నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 18 మార్చి 2024 | పేజీలు 10

# మున్సిపల్ అధికారుల అత్యుత్సాహం

- బాధితులకి సమాచారం ఇవ్వకుండానే
- జెసిబి సాయంతో భవనాన్ని కూల్చేందుకు సాహసించిన టౌన్ ప్లానింగ్ అధికారులు
- అన్ని రికార్డులు ఉండి, ఇంటి నిర్మాణానికి జి ప్లస్ టు పర్మిషన్ ఉన్నా కూల్చివేయడం దారుణం
- ఇంటి నిర్మాణం కూల్చివేతలో యజమానురాలి పై పిల్లర్ గోడ పడి వెన్నుముక విరగడంతో
- రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు
- న్యాయం చేయాలని మున్సిపల్ కమిషనర్ కు బాధిత కుటుంబ సభ్యుల విజ్ఞప్తి

**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్**

అతను ఒక సామాన్యపేద జర్నలిస్ట్. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పైసా పైసా కూడబెట్టి ఒకపక్క పిల్లలను చదివిస్తూ మరోపక్క కుటుంబాన్ని లాగిస్తున్నాడు. సంపాదనలో మిగిలిన డబ్బుతో సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు సుబ్బారెడ్డి నగర్ లో కృష్ణారెడ్డి కుటుంబీకుల దగ్గర మూడు సెంట్లు స్థలం కొన్నాడు. ఆ ప్లాట్ లో మున్సిపల్ కార్పొరేషన్ పర్మిషన్లతో ఇంటి నిర్మాణాలు చేపట్టి ఇల్లు కట్టుకుంటున్నాడు. అయితే మున్సిపల్ కమిషనర్ కు తెలియకుండానే టౌన్ ప్లానింగ్ అధికారులు బాధితుడుకి వారి కుటుంబానికి ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే పోలీస్ బందోబస్తు లేకుండానే టౌన్ ప్లానింగ్ అధికారులు జెసిబి సాయంతో బాధితుడు ఇంటిని కూల్చి వేసేందుకు ముందుకు వచ్చారు. ఇంటిలో ఇంటి యజమాని లేని సమయం చూసి జెసిపి సాయంతో మొదటగా పిల్లర్ దగ్గర ఉన్న మెట్లపైన గోడలను కూల్చివేశారు. దీంతో అటు పక్కన రూమ్‌లో ఉన్న ఇంటి యజమాని భార్య పై పిల్లర్ గోడ పడింది. దీంతో జర్నలిస్ట్ భార్య బాధితురాలు కు వెన్నెముక విరిగి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.

2లో..



# ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా**



విడీయో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ తదితరులు

తిరుపతి,మేజర్‌న్యూస్ : ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లో రాజకీయ ప్రకటనలతో ఉన్న హోర్డింగ్లను, పోస్టర్లు, కటౌట్లను తక్షణమే తొలగించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు పర్చేందుకు జిల్లా ఎన్నికల అధికారులు తీసుకుంటున్న చర్యలను ఆదివారం రాష్ట్ర సచివాలయం

2లో..

# పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలు ఆదివారం తిరుపతి జిల్లా పరిధిలో ప్రశాంతంగా ముగిసాయి. పరిస కేంద్రాల వద్ద పోలీసులు అభ్యర్థులను తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి పంపారు.జిల్లాలో గ్రూప్ 1 పరీక్షలకు 16 కేంద్రాలను ఏర్పాటు చేశారు. 9,377 మంది అభ్యర్థులకు గాను ఉదయం పేపర్ -1 కు 6037 మంది హాజరవగా శాతంగా ఉందని తెలిపారు.

2లో..



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

# ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్



మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**ఎన్నికల్లో వైసిపి తరపున పోటీ చేయు అభ్యర్థులను కార్యకర్తలకు పరిచయం చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని కామరాజు గెస్ట్ హౌస్‌లో ఆదివారం జరిగిన రాబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులను పరిచయం చేసే కార్యక్రమానికి ముఖ్య అధితిగా జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల కోసం చంద్రబాబు వాగ్ధానాలు ఇస్తాడని కానీ ఒకటి అమలు చేయడని చంద్రబాబు నాయుడు ని నమ్మకండని తెలిపారు. ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేసిన మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిని చేద్దాం అని పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు సునీల్ కుమార్,ఎంపి రెడ్డెప్పలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.చంద్రబాబు నాయుడు గెలిస్తే పథకాలు అన్ని ఆగిపోతాయని తెలిపారు.

2లో..

# ప్రశాంతంగా గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించాం

**జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్**



మాట్లాడుతున్న కలెక్టర్ సగిలి షన్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఆదివారం జిల్లాలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1.పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం హల్ నందు జిల్లా ఎస్పీ జాషువా,జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు,డి ఆర్ ఓ.బి.పుల్లయ్య లతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జిల్లాలో మూడు కేంద్రాలలో నిర్వహించిన గ్రూప్ - 1 పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.మొత్తం 2,517 మంది అభ్యర్థులు మూడు కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారుద.పేపర్ -1. ఉదయం,10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఎస్ వి సెట్, ఆర్ వి ఎస్ నగర్, నందు 982 మంది విద్యార్థులకు గాను

మిగతా 2లో

# నేడు గ్రీవెన్స్ డే రద్దు

**జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్**

జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో జిల్లాలో ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

2లో..



మొదటిపేజీతరువాయి....

## ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు

నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఈఓ సమీక్షించగా జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీ శ, సీఈఓ కార్యాలయం నుండి హాజరై జిల్లాలో సార్వత్రిక ఎన్ని కల సన్నద్ధత పై, జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియ మావళి అమలు పై తీసుకుంటున్న చర్యలను వివ రించారు.. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటి నుండి 24 గంటల్లో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లోను 48 గంటల్లో ప్రైవేటు వ్యక్తుల స్థలాల్లోనూ అనుమతి లేకుండా ఉన్న రాజకీయ ప్రకటనలను తొల గించాల్సి ఉందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఈ నియమ నిబం ధనలను పటిష్టంగా అమలు పర్చేలా చర్యలు తీసు కోవాలని తెలిపారు. సి-విజిల్లో అందే ఫిర్యాదు లపై 100 నిమిషాల్లోపు, ఎన్నికల సంఘం నుండి అందే ఫిర్యాదులపై అదే రోజున చర్యలు చేప ట్టాలని ఆదేశించారు.

## పరీక్షలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో భద్రతపరమైన అంశాలపై పరిశీలించి, దానికనుగుణంగా విధి ని ర్వహణలో ఉన్న పోలీస్, విద్యాశాఖ అధికారులకు భద్రతా పరమైన అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రూప్ 1 పరీక్షలకు తిరుపతిలో పలు జిల్లాలకు కలిపి పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ పోలీస్ బం దోబస్తు, 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలి పారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అన్ని పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులు పరీక్షలకు వెళ్లే ముందు వారిని పూర్తిగా తనిఖీ చేసి వారి వద్ద వున్నా మొ బైల్స్, ఎలక్ట్రానిక్ వస్తువు లను ప్రత్యేక కౌంటర్ భద్రపరిచి అభ్యర్థులను పరీక్ష కు అనుమతిం చామని చెప్పారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ పరీక్షలు నిర్వహిస్తునము అని పేర్కొ న్నా రు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో అనుమానిత వ్యక్తులపై నిఘా పెంచడం జరిగిందన్నా రు. విద్యా శాఖ నిబంధనలకు విరుద్ధంగా ఎవ రైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తప్ప వన్నారు. పరీక్ష జరుగు సమయంలో పరీక్షా కేం ద్రాల దగ్గరలో జిరాక్స్ సెంటర్లు, ప్రింటింగ్ సెం టర్లు, సెల్ ఫోన్ షాప్ లు ఎలక్ట్రానిక్స్ సంబం ధపడిన షాప్స్ మొదలుగునవి మూసి వేయించాం అని తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీలు పరిపాలన వెంకట్రావు, శాంతి భద్రతలు కులశేఖర, డీఎస్పీలు భాస్కర్ రెడ్డి ఎస్.బి శరత్ రాజ్ కుమార్, చంద్రగిరి సురేంద్ర రెడ్డి, నరసప్ప ట్రాఫిక్, ఎస్.బి సి. ఐ శ్రీనివాసులు,పాల్గొన్నారు.

## నేటి నుంచి పది పరీక్ష విద్యార్థులకు ఉచిత ప్రయాణం

### ఆర్టీసీ డిప్యూటీ సిటిఎం భాస్కర్ వెల్లడి

తిరుపతి (అర్బన్)మార్చి 17 (మేజర్ న్యూస్) నేటి నుంచి (సోమవారం) ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు వారి వారి గ్రామాల నుండి పరీక్షా కేంద్రాల వరకు ఏపీఎస్ఆర్టీసీ ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు జిల్లా డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఎం.భాస్కర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత ప్రయాణం పరీక్ష జరిగే రోజుల్లో మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులకు బస్సు పాస్ లేకున్నా వారి హాల్ టికెట్లు చూపి ప్రయాణం చేయవచ్చు అని, అది పల్లె వెలుగు అల్ట్రాపల్లి వెలుగు బస్సులలో మాత్రమే అన్నారు. కావున విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా డిప్యూటీ సిటిఎం భాస్కర్ కోరారు.

# ఎన్నికల నియమావళిని విధిగా పాటించాలి-ఉప ఎన్నికల అధికారి



**వెదురుకుప్పం, మేజర్న్యూస్:** నేటినుండి ఎన్నికలకోడ్ అమలులోఉన్నందున నియోజకవర్గంపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేశామని ఉప ఎన్నికల అధికారి రవి పేర్కొన్నారు, ఆది వారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోవు నెల రోజులలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో అన్ని విధాల ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసామన్నారు, అందులో భాగంగా తమిళనాడు సరిహద్దు ప్రాంతమైన పల్లిపట్టు కొల్లాగుంట వద్ద,బలిజ కండ్రిక వద్ద,పాత వెంకటాపురం వద్దప్రత్యేక చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ద్వారా నిఘా పెట్టమ న్నారు, దీంతోపాటు ఆరు మండలాలకు 9 ఫ్లేయిం గ్ స్క్వాడ్ ను రెండు షిఫ్టుల ద్వారా వీడియో గ్రాఫర్ల తో ఎప్పటికప్పుడు నిఘా పరిధిలో ఉంచా మన్నారు,ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా ఏ పార్టీకి చెందిన వారైనా ప్రభుత్వ స్థలాలలో, బహిరంగ ప్రదేశాలలో, ఫ్లెక్సీలు, గోడపత్రికలు ,గోడరాతలు ,పార్టీ జెండాలుపెట్టకూడదన్నారు, ముఖ్యంగా ఎన్నికల ప్రచారాలలో గాని,పార్టీసమావేశంలో గానీ పాల్గొనకూడదని,ఒకవేళ ఎవరైనా పాల్గొన్నట్లు తమ దృష్టికి వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, ఇప్పటికే వాలంటీర్లకు కూడాసర్కులర్లు అందజేశామ న్నారు, 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఇప్పటివరకు 2 లక్షల 4669 మంది ఉన్నారని, అందులో పురుషులు 1 లక్ష1697మంది, స్త్రీలు1 ఒక లక్ష2966 మంది, ట్రాన్స్ జెండర్ 6మంది ఉన్నారని తెలిపారు, ఎన్నికలకు18 నుంచి19సం"వయసుగల 4641మంది కొత్తగా ఓటును వినియోగించుకోనున్నట్లు వారు తెలిపారు ఈ సమావేశంలో బు డిప్యూటీ తహసిల్దార్ లు తులసీరామ్,విజయ్ కృష్ణ,సర్వేయర్ గణేష్,ఏ ఎస్ ఓ లు షణ్ముఖ నాయుడు, ఆనందమోహన్ పాల్గొన్నారు.

# వైసీపీని వీడి టిడిపిలో చేరిన 25 కుటుంబాలు



కుప్పం, మేజర్న్యూస్:అధికార వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో 25 కుటుంబాలు చెరగ వారికి టిడిపి కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ పి.ఎస్ మునిరత్నం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆదివారం మండల పరిధిలోని చందం గ్రామపంచాయతీ దళితవాడకు చెందిన 25 దళిత కుటుంబాలు నియోజకవర్గ విస్తరణ విభాగ సభ్యుడు కె.కన్నన్, టిడిపి రాష్ట్ర ప్రొఫెషనల్ విభాగం వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వెంకటేష్ అధ్యక్షతన నియోజకవర్గ ఇన్చార్జ్ పి.ఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దళితులకు అనేక పథకాలను నారా చంద్రబాబునాయుడు ఇచ్చారని, అధికార వైసీపీ ప్రభుత్వ వచ్చాక దళితులకు అన్యాయం చేశారన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉంటేనే దళితులకు రాష్ట్రానికి ఉపయోగమన్నారు. టిడిపి అధినేతకు లక్ష మెజారిటీ సాధనకు తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రామచంద్ర, మేఘనదం, రాధాకృష్ణ, సురేష్, తులసి టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి పది పరీక్షలు

**సోమల, మేజర్న్యూస్:** సోమవారం నుండి మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను మూడు పరీక్ష కేంద్రాలలో నిర్వహిస్తూ ఉండగా 353 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు ఎంఈఓలు శివరత్నమ్మ, శ్రీరాములు తెలిపారు. మండల కేంద్రమైన సోమల పరీక్ష కేంద్రం నందు 97 మంది విద్యార్థులు, కందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 110 మంది విద్యార్థులు, పెద్ద ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 146 మంది విద్యార్థులు పరీక్షలను రాయనున్నట్లు వారు తెలిపారు. సోమల పరీక్ష కేంద్రం నందు సోమల మరియు సూరయ్య గారి పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, పెద్ద ఉప్పరపల్లి పరీక్ష కేంద్రం నందు పెద్ద ఉప్పరపల్లి, జెడ్పీ ఉన్నత పాఠశాల నంజంపేట విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు.

## రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించిన క్రీడాకారులకు అభినందన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** ఈనెల 11 నుంచి 14 వరకు విశాఖలో రాష్ట్ర స్థాయి జరిగిన బాక్సింగ్ పోటీలలో జరిగాయి. ఈ పోటీలలో తిరుపతి ఎంజీఎం హై స్కూల్ కి చెందిన వి.జోష్ణ 61కేజీ బాలికల విభాగంలో కాశ్య పథకం, 64 కేజీల బాలుర విభాగంలో గీతాంజలి హై స్కూల్ కి చెందిన కే.నిరంజన్ సిల్వర్ మెడల్ సాధించారు. ఆదివారం శ్రీనివా స స్పోర్ట్స్ కాంప్లెక్స్లో జరిగిన కార్యక్రమానికి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల మంచిలి ప్రవీణ్ విజేతలను అభినందించి రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు సాధి ంచాలని ఆకాంక్షించారు. అలాగే ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీధర్, తిరుపతి బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎన్ హేమ్ కుమార్, కార్యదర్శి పి కైలాష్, తిరుపతి డిఎస్డివో సయ్యద్ అభినందనలు తెలిపారు.

## నేడు వైఎస్సార్ సీపీ సమావేశం

**సోమల,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని డాక్టర్ వెంకటేశ్వరరావు కోళ్ల ఫాం వద్ద సోమవారం 10:30 గంటలకు వైఎస్సార్ సీపీ సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ గంగాధరం రాయల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై రానున్న ఎన్నికలకు సంబంధించి దిశానిర్దేశం చేస్తారన్నారు.కావున మండలంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నేతలు,కార్యకర్తలు, యూత్ నేతలు, పెద్దిరెడ్డి కుటుంబ అభిమానులు పాల్గొనాలని కోరారు.

మొదటిపేజీతరువాయి....

## ప్రశాంతంగా గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించాం

. 644 మంది పరీక్షకు హాజరయ్యారు. సీతమ్స్ కాలేజీ, చిత్తూరు 840 మందికి గాను 518 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరయ్యారని, పివికెఎన్ డిగ్రీ కళాశాల, చిత్తూరు నందు 695 మంది విద్యార్థులకు గాను 348 మంది పరీక్షకు హాజరయ్యారు. పేపర్ -2. మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు, ఎస్ వి సెట్, ఆర్ వి ఎస్ నగర్, నందు 982 మంది విద్యార్థులకు గాను 643 మంది పరీక్షకు హాజరయ్యారు, సీతమ్స్ కాలేజీ, చిత్తూరు 840 మందికి గాను 518 మంది విద్యార్థులు పరీక్ష కు హాజర య్యారని, పివికెఎన్ డిగ్రీ కళాశాల, చిత్తూరు నందు 695 మంది విద్యార్థులకు గాను 341 మంది పరీక్షకు హాజంయ్యారని కలెక్టర్ తెలిపారు.

## ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసిన
# ముఖ్యమంత్రి వైఎస్ జగన్



రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ ఎంబి కుమార్ రాజా చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామ చంద్ర రెడ్డి ఇద్దరు మాట్లా డుతూ 2019లో ఎలాగైతే మన జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేశామో ఆదే ఊపుతో మనం కష్టపడి ఇంటింటికి తిరిగి ఓట్లు వేయించి మళ్ళీ మన జగన్ ని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ శ్రీనివాసులు మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి,మోహన్ రెడ్డి,ఎంపిపి అమరా వతి ,జెడ్పిటిసి సోమశేఖర్,వైస్ ఎంపిపిలు శిరీష్ రెడ్డి,జ య కుమార్,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్ కుమార్ రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ దత్తాత్రేయ రెడ్డి,జిల్లా యువత ఉపాధ్యక్షుడు కొత్తపల్లి మహేంద్ర, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు నాగరాజ బిసి నాయకులు దొరస్వామి సుబ్రహ్మణ్యం,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సర్దార్, జగదీష్. ముబారక్ జగదీష్ వై సర్పంచి కుమారస్వామి మునీంద్ర శేఖర్ జగదీష్ ప్రకాష్ సోషల్ మీడియా రెడ్డప్ప కురప కార్పొరేషన్ అమర వడ్డెర కార్పొరేషన్ మొగులేష్ ఈడిగ కార్పొరేషన్ ఎల్లప్ప కిరణ్,నాయకులు పోకల అశోక్ కుమార్,ప్రవీణ్ రెడ్డి,విద్యార్థి విభాగం అధ్యక్షుడు శైలేష్ బాబు, సర్పంచులు ఎంబి ఉమాదేవి కృష్ణమూర్తి, వాణిప్రియ, శ్రీనివాసులు, సుబ్రమణ్యం,హేమలత బాబురెడ్డి,భారతమ్మ,మాలతి,ఉప సర్పంచ్ కామరాజు,కుట్టి, ఎంపిటిసి,మాజీ సర్పంచ్ లు, నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు గ్రీవెన్స్ డే రద్దు

ఎన్నికల కమిషన్ సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ను శనివారం విడుదల చేసిందని,దీనితో జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి అర్జీలు ఇవ్వడానికి జిల్లా కేంద్రానికి రావద్దని ప్రకటనలో తెలి పారు.

## మున్సిపల్ అధికారుల అత్యుత్సాహం



ఎటువంటి సమస్యలేని కోర్టులో ఇరువర్గాల మధ్య జరుగుతున్న ఇంటిని కూల్చివేయడంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల వెనుక ఓ పొలిటికల్ లీడర్ ఉన్నట్లు బాధితులు వారి కుటుంబ సభ్యులు నుంచి వినిపిస్తున్న విశ్వసనీయ సమాచారం. ఎన్నో కష్టాలు పడి ఓ సొంతింటి కల నెరవేర్చుకున్న జర్నలిస్ట్ బాధిత కుటుంబానికి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు కాస్త దయ చూపెట్టి బాధిత జర్నలిస్ట్ వారి కుటుంబానికి న్యాయం చేస్తారని ఆశిద్దాం.

## ఉచిత వైద్య శిబిరం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**కుంట్రపాకంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 డా.నీరజ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిభిరంలో బాగంగా ఆదివారం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో శ్రీక్యూర్ హాస్పిటల్ డెంటిస్ట్ డా.హారిక ఈ.ఎన్.టీ.స్పెషలిస్ట్ డా.వెంకట మునిరెడ్డి వైద్యులు పాల్గొని చేవి, ముక్కు, గొంతు సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. పళ్ళు, చెవి ముక్కు, గొంతు ఆరోగ్యకరమైన శరీరాన్ని ప్రతిబింబిస్తుందని, ఇవి మన రోజువారీ కార్యకలాపాలను గణనీయంగా ప్రభావితం చేస్తాయని డా.హారిక, డా.వెంకట ముని రెడ్డి తెలిపారు. మానవ అవయవాలలో దంతాలు ప్రాముఖ్యమైనవని, మనం తీసుకునే ఆహారం ద్వారానే ఆరోగ్యం మరింత మెరుగు చెందుతుందన్నారు. దంతాలు దానికి ముఖ్య భూమిక పోషిస్తున్నాయని, ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గుర్తించి, ప్రాథమిక స్థాయిలోనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ప్రోగ్రాం అధికారిని డా.నీరజ, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా కెశ్విన్ మోటార్స్ వార్షికోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**ప్రముఖ ఆటోమొబైల్స్ సంస్థ కెశ్విన్ గ్రూప్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు పిఎల్ ఆర్ గ్రాండ్ కల్యాణ మండపంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా సంస్థ ఎండి ఉదయకుమార్ రెడ్డి, సీఈఓ వెంకట్, జీఎం విమల్, పాల్గొని సిబ్బంది సమక్షంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంస్థ ద్వితీయ వార్షికోత్సవం పురస్కరించుకుని టివిఎస్, ఎంజి కార్లు కొనుగోలు పై వినియోగదారులకు రాయితీ అందిస్తున్నామన్నారు. అలాగే తమ షోరూంలు రాయలసీమలోని తిరుపతి, నెల్లూరు, కడప, అనంతపూర్, కర్నూల్ జిల్లాలలో ఉన్నాయి అని తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి అందులో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. తమ సంస్థలో ఇప్పటికే 350 మంది ఉద్యోగులు ఉన్నారని, రానున్న ఏడాదికి 500 మంది ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు సంస్థ అధినేత ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.



# వైయస్సార్సీపి తోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి...

### మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డి, యువ నాయకులు పెద్దిరెడ్డి, సుధీర్ రెడ్డి



**కల్లూరు, మేజర్‌న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మళ్లీ వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి సాధ్యమవుతుందని పీలేరు మాజీ ఎమ్మెల్యే, ప్రజా నాయకుడు, ఉమ్మడి జిల్లా రాజకీయ నేత జీవి శ్రీనాథ్ రెడ్డి అన్నారు. మండలంలో గత కొన్ని రోజులుగా పలు వార్డుల్లో పీలేరు, కె.వి పల్లి వైయస్ఆర్సీపీ ఇన్చార్జి పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డితో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా పంపిణీ చేస్తూ మళ్లీ వైయస్ఆర్సీపీని ఆదరించాలని ప్రజలను కోర టం జరుగుతున్నది. నియోజకవర్గంలో వైయస్ఆర్సీపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి పేద ప్రజలను దృష్టిలో ఉంచు కొని పార్టీలకు అతీతంగా జగనన్న గృహాలు,విద్యాదీవన, అమ్మబడి, కాపు నేస్తం, మహిళా సంఘాలకు డ్వాక్రా రుణమాఫీ, వాల్ ఇంటర్ వ్యవస్థ, గ్రామ సచివాలయాలు ఏర్పాటు తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరిగిందని అన్నారు. పీలేరు మండలంలో వంద పడకల ఆసుపత్రి, బైపాస్ రోడ్డు నిర్మాణం, పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం, పేద ప్రజల కు రాజంపేట పార్లమెంట్ సభ్యులు ఎంపీ మిధున్ రెడ్డి నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి శుద్ధి చేసిన నీటిని అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు పీలేరు సర్పంచ్ జీనత్ సఫీ, గిరిధర్ రెడ్డి, స్టాంపులు మస్తాన్, చక్రీధర్, చల పతి, బాబ్జాన్, సురేంద్ర నాథ్ రెడ్డి, చైతన్య రెడ్డి, ఆనంద్, ఉదయ్ భారీ ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుటుంబ ఆస్తి తగాదాల్లోకి నన్ను లాగొద్దు: చైతన్య యాదవ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :**ఒక కుటుంబంలో జరుగుతున్న ఆస్తి తగాదాల్లోకి తనను లాగొద్దని, అలాగే వీటిపై పత్రికల్లో వార్తలు రాయడం తగదని వైఎస్ఆర్సిపి నాయకుడు కృష్ణ చైతన్య యాదవ్ అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డబ్బులతో జరిగిన ఆస్తి అమ్మకంకు తనకు ఎటువంటి సంబంధం లేకపోయినా వార్తాపత్రికల్లో తానే వారిని బెదిరించి పంపివేసినట్టుగా రాశారని, వాస్తవానికి ఆ ఇంటి అమ్మకపు వ్యవహారానికి నాకు సంబంధించి ఎటువంటి సంబంధం లేదని, తన పేరు పెట్టి ఎలా ఆపాదించి రాశారని ప్రశ్నించారు. తిరుపతి శ్రీనివాసపురంలో కంకలపాటి శ్రీదేవి, ఆమె చిన్న కుమార్తె మధ్య కొంతకాలంగా ఆస్తి వివాదం జరుగుతోందని, ఈ క్రమంలో జరిగిన క్రయవిక్రయాలలో తన ప్రమేయం లేకపోయినా ఉందని చూపుతూ వార్తలు రాయడం మంచిది కాదని హెచ్చరించారు. ఉద్దేశపూర్వకంగా తనపై వార్తలు ప్రచురించిన పత్రికలపై పరువు నష్టం దావా వేస్తానని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మురళి రెడ్డి, ప్రదీప్, శేఖర్ నాయుడు పాల్గొన్నారు.



## హైకోర్టు ఉత్తర్వులను ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**తిరుపతి అర్బన్ మండలం మంగళం గ్రామ లెక్క దాఖలా సర్వే నంబర్ 76 లోని భూమి పై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను దిక్కరించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖకు మిట్టగాంధీపురంకు చెందిన ఓంకార్తికేయన్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 76లో తన నానమ్మ తత్తమంచి పద్మావతమ్మకు ఎస్ ఆర్ నెంబర్ 17/11(ఎ)/1981 ద్వారా 1982లో సెటిల్మెంట్ పట్టా మంజూరు చేశారన్నారు. మంజూరైన సెటిల్మెంట్ పట్టా పై, ప్రభుత్వంకు, తమకు 42 ఏళ్ల పాటు కోర్టులో సెటిల్మెంట్ రాజ్యం జరిగి 2022 ఆగస్టు ఒకటో తేదీన సెటిల్మెంట్ పట్టాగా నిర్ధారించబడిందన్నారు. అయితే ఈ నెల 15వ తేదీ కొందరు మీడియా వ్యక్తులుగా చెప్పబడే కల్లూరు హేమాద్రి, మంగళం అంబేద్కర్ కాలనీకి చెందిన నిర్మల, దామినేడుకు చెందిన నగీమా, జయంతిలు తమను ఎస్సీలుగా పేర్కొంటూ దౌర్జన్యంగా తమ ఆధీనంలో ఉన్న స్థలంలో గది నిర్మాణం చేశారన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని, పోలీసులు ఎదుట వారు ఇటువంటి డాక్యుమెంటు చూపలేదన్నారు. అక్రమంగా ప్రవేశించిన సదరు వ్యక్తులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఈ సమావేశంలో విజయ్, సురేష్ పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం




**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**సోమవారం నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధంగా ఏర్పాట్లు చేసినట్లు వెదురు కుప్పం ఎంఈఓలు మహేశ్వర రావు, దామోదరం లు ఆదివారం తెలిపారు. మండలంలో 430 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. పరీక్షలకు మూడు సెంటర్లను ఏర్పాటు చేశామని, పచ్చికాపలం సెంటర్లో 140, చవట గుంట జూనియర్ కళాశాలలో 130, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెదురుకుప్పంలో 160 మంది విద్యార్థులు ను కేటాయించడం జరిగిందన్నారు. మూడు సెంటర్లకు ముగ్గురు సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశామని, వెదురుకుప్పంకు పురుషోత్తం, చవటకుంట జూనియర్ కళాశాలకు రుక్మిణి, పచ్చికా పలంకు రవి కిరణ్ లను నియమించినట్లు వారు చెప్పారు. పరీక్షల హాలులో విద్యార్థులకు సరిపడా డెస్కును, వెలుతురు, గాలి, తాగునీరు, బాత్రూములను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలను వ్రాయునన్నట్లు ఎంఈఓలు పేర్కొన్నారు.

## ఘనంగా షైన్ స్కూల్ వార్షికోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :**షైన్ ప్రైమరీ స్కూల్ 11వ వార్షికోత్సవాన్ని ఆదివారం మహతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ డాక్టర్ శిరీష, జల్లి మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు విలువలు పాటిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం అవసరమని, కానీ సాంకేతిక ముసుగులో విలువలను మర్చిపోకూడదన్నారు. పిల్లలకు విద్య విజ్ఞానంతో నేర్పడంలో గురువులకి ఎంత బాధ్యత ఉందో తల్లిదండ్రులు కూడా అంతే బాధ్యత ఉందన్నారు ప్రైమరీ విద్య అనేది ప్రతి వ్యక్తికి చాలా కీలకమని, వాళ్లు నేర్చుకున్న విలువలు, విద్య, విజ్ఞానం వారి భవిష్యత్తుకు పునాదులని గుర్తు చేశారు. ప్రైమరీ విద్య సమయంలో ఇటు గురువులు అటు తల్లిదండ్రులు కాస్త మేలుకువగా వ్యవహరించి, అప్రమిత్తంతో మెలిగితూ, వారికి విలువలను ప్రబోధిస్తే, వారి జీవితం ఉన్నత స్థానంలో ఉంటుందని సూచించారు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష ను ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు తమ సాంస్కృత ప్రదర్శనలతో అందర్నీ అల్లరించారు.స్కూల్ కరెస్పాండెంట్ గోపాల్ కృష్ణ, ఉషారాణి, హర్షని, రాజేష్, ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**శ్రీవెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ పద్మావతి ఆడిటోరియంలో ఆదివారం ఈ కార్యక్రమన్ని నిర్వహించినట్లు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్విమ్స్ అల్లిడ్ హెల్త్ అల్యూమి అసోసియేషన్ అధ్యక్షులు యన్.ఎస్.ఆర్ మురళీకృష్ణ, మరు జనరల్ సెక్రెటరీ పసల రామ మూర్తి తెలియజేశారు. స్విమ్స్ లో ఆల్లిడ్ హెల్త్ సైన్స్ లో పట్టా పొందిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు 1993 నుంచి 2024 (31 సంవత్సరాల) వారు స్విమ్స్ అల్లిడ్ హెల్త్ అల్యూమిని అసోసియేషన్ గా ఏర్పడి మొదటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమనికి ముఖ్య అతిథిగా స్విమ్స్ ఉపకులపతి డాక్టర్. ఆర్.వి.కుమార్ పాల్గొని మాట్లాడారు. స్విమ్స్ లో పూర్వ విద్యార్థులు సమ్మేళనం నేను పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. శరీరంలో అన్ని అవయాలు సక్రమంగా పని చేస్తేనే శరీరం నిలబడుతుందిని అలానే వైద్య రంగంలో అన్ని విభాగాల వారు కలిసి పనిచేయాలిని సూచించారు. ఈ కార్యక్రమనికి స్విమ్స్ లో చదివిన విద్యార్థులు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అల్యూమినియం అధ్యక్షులు మురళీ కృష్ణ, జనరల్ సెక్రటరీ పసల రామ్మూర్తి, ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ బోర్డు చైర్మన్ పర్సన్ డాక్టర్. మాధవి, మెంబెర్ రాధాకృష్ణ పాలుగోన్నారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ పూర్వ విద్యార్థులు దాదాపు 200 మంది పాల్గొన్నారు. స్విమ్స్ డిప్యూటీ రిజిస్టర్ యర్రం రెడ్డి, డాక్టర్. మధు బాబు, ఉషా, ముద్దుకృష్ణ, సురేష్ రెడ్డి, సిద్ద రెడ్డి, కార్య వర్గ సభ్యులు పాల్గొన్నారు.

# భారతీయ విజ్ఞాన వ్యవస్థపై అధ్యాపకులకు శిక్షణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో భారతీయ విజ్ఞాన వ్యవస్థ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ పై కేంద్రవిద్యా మంత్రిత్వ శాఖ, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ సహకారంతో భారతీయ విజ్ఞాన వ్యవస్థ పై అధ్యాపకులకు నేటి నుండి ఆరు రోజులు పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి దక్షిణ భారతదేశంలోని మహారాష్ట్ర, గుజరాత్, ఈశాన్య రాష్ట్రాల నుండి ఎంపికైన 125 మంది అధ్యాపకులు, సభ్యులు పాల్గొంటారు. ఈ ఇంటెన్సివ్ ప్రోగ్రామ్ ఎన్ ఈ పి2020 ప్రకారం ఐ కే ఎస్ గురించి అవగాహన పెంపొందించడానికి భారతదేశం అంతటా 10,000 మంది ఫ్యాకల్టీ సభ్యులకు ఐ కే ఎస్ ని సమర్థవంతంగా బోధించడానికి అవసరమైన జ్ఞానం నైపుణ్యాలతో అధ్యాపక సభ్యులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభానికి ఐ కే ఎస్ విభాగం జాతీయ సమన్వయకర్త, విద్యా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్, కార్యదర్శి ప్రొఫెసర్ మనీష్ జోషి, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం (ఎన్ఎస్‌యు) వైస్-ఛాన్సలర్ ప్రొ.జిఎస్ఆర్ కృష్ణమూర్తి అతిథులుగా హాజరుకానున్నారు. ఈ శిక్షణ శిబిరంలో ఐ కే ఎస్ కి సంబంధించిన వివిధ క్షేత్రాలలో ప్రసిద్ధులైన నిపుణులు శిక్షణ ఇవ్వనున్నారు. ఆయుర్వేదం, ఆర్కిటెక్చర్, గణితం, వ్యవసాయం, లోహశాస్త్రం మొదలైన భారతీయ విజ్ఞాన వ్యవస్థకి సంబంధించిన అనేక అంశాలపై అవగాహన కలిగించనున్నారు. కేంద్రప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ వారి ఐ కే ఎస్ డివిజన్ నుండి ఫ్యాకల్టీ ట్రైనింగ్ కోఆర్డినేటర్‌లుగా అనురాగ్ దేశ్‌పాండే శ్రీరామ్, గూడూరు కౌటిల్య, సంస్కృతి వర్సిటీ నుంచి ప్రొఫెసర్. శివరామ్ భట్ హాజరుకానున్నారు. ప్రధానమైన విద్యావిధానంలో ఐకేఎస్ అధ్యయనం, ఏకీకరణను ప్రోత్సహించడానికి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పక్షాన కొనసాగుతున్న ప్రయత్నాలలో భాగమే ఈ శిక్షణ శిబిరం. మాస్టర్ ట్రైనర్ల కేడర్‌కు శిక్షణ ఇవ్వడం ద్వారా, భారతదేశం అపూర్వమైన గొప్ప జ్ఞాన వారసత్వం సంపద గురించి దేశం నలుమూలలా అవగాహన కలిగించే అధ్యాపకులను తీర్చిదిద్దడం ఈ శిక్షణశిబిరం లక్ష్యం.

# 24 గంటల్లోనే బ్యానర్లు పోస్టర్లు ,రాతలు వెంటనే తొలగించాలి.



కుప్పం, మేజర్ న్యూస్: కుప్పం శాసనసభ నియోజక వర్గం నందు 22.01.2024 ,(ఫైనల్ పబ్లికేషన్) నాటికి 2,23,104 మంది ఓటర్లు నమోదు అయినట్లు తెలిపారు. అందులో పురుషులు 1,11,321 మంది, స్త్రీలు 1,11,855 మంది, 18 మంది తృతీయ లింగము చెందిన ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.ఎన్నికల సజాగా నిర్వహించడం కోసం 243 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వాటిలో 58 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మక పోలింగ్ గుర్తించడం జరిగిందన్నారు.శాంతిపురం మండలం 52 మొత్తం పోలింగ్ కేంద్రాలలో 13 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు .రామకుప్పం మండలం మొత్తం పోలింగ్ కేంద్రల సంఖ్య 49 అందులో సమస్యత్మక పోలింగ్ కేంద్రాల సంఖ్య 15 ఉన్నట్లు తెలిపా రు. గుడిపల్లి మండలం మొత్తం కేంద్రముల సంఖ్య 42 అందులో సమస్యత్మక పోలింగ్ కేంద్రాల సంఖ్య 11 ఉన్నట్లు తెలిపారు. కుప్పం గ్రామీణ మండలం మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 60 అందులో సమస్యత్మక పోలింగ్ కేంద్రాల సంఖ్య 07 ఉన్నట్లు తెలిపారు.కుప్పం పురపాలక సంఘం మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 40 అందులో సమస్యత్మక పోలింగ్ కేంద్రాల సంఖ్య 12ఉన్నట్లు తెలిపారు .253 పోలింగ్ కేంద్రాల్లో హామీ ఇచ్చిన కనీస సౌకర్యాలు తాగునీరు విద్యుత్ సదుపాయము మురుగుదొడ్లు ఇతర సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. వీటితోపాటు వెబ్ కాస్టింగ్ వీడియోగ్రఫీ సూక్ష్మ పరిశ్రమల వంటి కేంద్ర పథకాలు ఉపయోగించడం జరుగుతుంది అన్నారు.ఎన్నికల నిర్వహణ కొరకు స్వేచ్ఛయుత,నిష్పాక్షపాత ఎన్నికల నిర్వహణ ఎమ్మెల్సీ బృందాలు 5, ఎస్టి బృందాలు 3, ఎస్ ఎస్ టి బృందాలు 3, వి ఎస్ టి బృందాలు 3, వివిటి బృందాలు 2, ఈఎంటి బృందాలు 01ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా నడుమూరు, సాతు, బిసానత్తం ప్రాంతాలలో చెక్ పోస్ట్ నుఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వీటితోపాటు ఎన్నికల నిర్వహణ కొరకు 24 మంది సెక్రెటర్ ఆఫీసర్ నియమించడంతో పాటు పోలింగ్ రోజున సుమారు 2,500 మంది కి పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఎన్నికలు నిధులు నిర్వహిస్తారన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ మరియు స్వేచ్ఛాయుక్త ఎన్నికల నిర్వహణ కోసం సుమారు 949 పోలీస్ సిబ్బంది ఎన్నికలను కొరకు నియమించడం జరిగిందన్నారు.ఎన్నికల విధి నిర్వహణలో వాలంటీర్లు కింద స్థాయి ఉద్యోగులు ఎవరైనా పాల్గొంటే కఠినమైన చర్యలు తీసుకుంటామని అధికారి తెలిపారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



కోట, మేజర్న్యూస్:తిరుపతి జిల్లా కోట మండలంలో జరగబోయే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖాధికారి మస్తానయ్య తెలిపారు. ఈనెల 18వ తేదీ నుంచి 30 వరకు పరీక్షలు జరగనున్నాయి. మండలంలో 6 పరీక్ష కేంద్రాలలో 807 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు. వారిలో అత్యధికంగా ఇంగ్లీష్ మీడియం విద్యార్థులే ఎక్కువ. పరీక్షలు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12 .45 వరకు జరుగుతాయి. ఆదివారం ఎంఈఓ వస్తానయ్య పరీక్ష కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఈఓ వెంట చీఫ్ ఏ. ప్రభావతి, డిపార్ట్మెంట్ చీఫ్ ఎస్.సురేష్ పాల్గొన్నారు.

## పక్కాగా ఎన్నికల కోడ్ అమలు

**ఎఆర్వో, కమిషనర్ డా. జె అరుణ**



**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** నగరంలో ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేయాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, కమిషనర్ డా. జె అరుణ నగర పాలక అధికారులను ఆదేశించారు. నగరంలో ఎన్నికల కోడ్ అమలవుతున్న తీరుపై ఆదివారం క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు. వాటర్ ప్లాంట్ వద్ద రాజకీయపరమైన పెయింటింగ్స్ కనిపించకుండా చేయాలని, పార్టీల జెండాలు తొలగించాలన్నారు. ఎక్కడా రాజకీయపరమైన పోస్టర్లు, బ్యానర్లు, కటౌట్లు ఉండరాదన్నారు. గోడలపై రాసిన రాతలను, బొమ్మలకు పూర్తి స్థాయిలో తెల్ల పెయింట్ పూయాలన్నారు. నగరంలోని చర్చి వీధి, పలమనేరు రోడ్డు, తిరుపతి రోడ్డు, వేలూరు రోడ్, ఎమ్.జి.ఆర్ వీధి, సి బి రోడ్, పుత్తూరు రోడ్డు, గాంధీ రోడ్, కొంగారెడ్డిపల్లి ప్రాంతాల్లో కమిషనర్ తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వ భవనాలు కార్యాలయాలు, విద్యాసంస్థలు, వాటర్ ట్యాంకులను పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా ఏమైనా ఫిర్యాదులు వస్తే సత్వరం స్పందించడానికి వీలుగా మొబైల్ బృందాలను ఏర్పాటు చేయించారు. ఎన్నికలకు సంబంధించిన విధులను పక్కాగా, పారదర్శకంగా నిర్వహించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట ఏసీపీ రామకృష్ణుడు, ఇన్చార్జి ఎంహెచ్వో చిన్నయ్య, సీఎంఎం గోపి, ఆర్వో గోపాలకృష్ణ వర్మ, శానిటరీ ఇన్స్పెక్టర్ లోకానాథం, తదితరులు ఉన్నారు.

## శ్వాసకోశ వ్యాధులపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:**ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి చిన్న పిల్లల విభాగంలో ఆది, సోమవారం రెండు రోజులపాటు నవజాతి శిశువులలో వచ్చే శ్వాసకోశ వ్యాధులపై శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్, రుయా ఆసుపత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు, సూపరిటెండెంట్ డాక్టర్ జి రవి ప్రభు శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నవజాత శిశువుల లో వచ్చే శ్వాస కోస వ్యాధులు దానికి వైద్యం అనే అంశములు మీద వైద్యులకు నర్సింగ్ సిబ్బందికి, ప్రైవేట్ హాస్పిటల్ సిబ్బందికి 108 సిబ్బందికి శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూయార్క్ -అమెరికా నుండి వచ్చిన నవ జాత శిశు వైద్య నిపుణులు డాక్టర్ సతీష్ దేవపట్ల మాట్లాడారు. నవజాత శిశువులలో వచ్చే శ్వాస కోస వ్యాధుల గురించి దానికి ఇవ్వవలసిన వైద్యం గురించి శిక్షణకు హాజరైన ప్రతి ఒక్కరికి చిన్నపిల్లలలో వస్తున్న శ్వాసకోశ వ్యాధులను ఎలా అరికట్టాలి దానికి కావలసిన నైపుణ్యతను తెలుసుకొని చిన్నపిల్లలకు మెరుగైన వైద్యం అందించటం కొరకు ఈరోజు వైద్యులకు వైద్య సిబ్బందికి అమెరికా నుంచి వచ్చిన డాక్టర్ సతీష్ దేవపట్ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి మోడరేటర్ గా అంకురా హాస్పిటల్ నియోనెటాలాజిస్ట్ డా.మౌనిక డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, వైష్ణవి హాస్పిటల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి, నగరి, నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్స్ నుండి 70 మంది నర్సింగ్ ఆఫీసర్స్, 10 మంది వైద్యులు,108 సిబ్బంది కి " బేసిక్ నియోనేటల్ రెసుసైటేషన్ ట్రైనింగ్ ఇచ్చారు. ఈ రెండు రోజులు ట్రైనింగ్ లో తర్ఫీదైన వైద్యులు చిన్నపిల్లలకు శ్వాస కోస వ్యాధులు మెరుగైన వైద్యం అందించడానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటారని చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ మనోహర్ తెలిపారు. దీనికి డా రాజేష్, డా శశికుమార్ డా.సుకన్య, డా.స్పందన, డాక్టర్ గీత ఫెసిలిటేటర్స్గా వున్నారు. ఈ కార్యక్రమానికి ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిరీటి, పీజీ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. డా.అంజన్ కుమార్, పర్యవేక్షణ లో డా.మునిమోహన్ నిర్వహించారు.





## కోడ్ కూసి.. ముసుగు వేసి

**కోట, మేజర్న్యూస్:** ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కోట పట్టణంలో పలు గ్రామాలలోని కూడళ్ళలో ఉన్న రాజకీయ నాయకుల విగ్రహాలకు ఆదివారం ముసుగులు వేశారు. తహసిల్దార్ నాగరాజారావు, ఎంపీడీవో శంకరయ్య ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ఫ్లెక్సీలు, కటౌట్లు, బ్యానర్లు, తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ నాయకుల ఫోటోలు, హోర్డింగులు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న రాజకీయ నేతల ఫోటోలను తొలగిస్తామని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు జరగకుండా జాగ్రత్తలలో నిమగ్నమయ్యారు.

## బాబును గెలిపిద్దాం... నవ్యాంధ్రకు పునాదులు వేద్దాం



**గుడిపల్లి, మేజర్న్యూస్:**ఎన్నికల శంఖారావం మొదలవడంతో రాష్ట్రంలో ఎటు చూసినా ఎన్నికల హడావిడి జోరుగా కనిపిస్తుంది, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు కుప్పం నియోజకవర్గ ఎమ్మెల్యే నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార జోరు మరింతగా కనబడుతుంది. ముఖ్యంగా గుడిపల్లి మండలంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ అధ్యక్షులు బాబు నాయుడు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జోరుగా జరుగుతుంది. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ వారు ఇంటింటా ప్రచారం కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు పిబివాడ పంచాయతీలో ఇంటింటా ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రతి గడపకు వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రజల కోసం పడుతున్న కష్టాన్ని వివరిస్తూ తిరిగి అధికారంలోకి రాగానే పేద ప్రజలకు అండగా నిలబడతారని అదేవిధంగా నవ్యాంధ్రప్రదేశ్ కు తిరిగి అడుగులు పడతాయని కాబట్టి బాబుని గెలిపించి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని కాబట్టి తమ ఓటును మన కుప్పం ముద్దు బిడ్డ అయిన నారా చంద్రబాబు నాయుడును అఖండ మెజారిటీతో గెలిపించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ భవాని చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ మునిరాజు, తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు హేమాంబర్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్బు, జడ్పిటిసి బెటప్ప నాయుడు, మండల ముఖ్య నాయకులు, సర్పంచులు, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం...



**గుడిపల్లి, మేజర్న్యూస్:**సృష్టికి మూలం స్త్రీ అని ఎంతోమంది గొప్ప గొప్ప వారు కూడా ఒప్పుకోక తప్పలేదు అలాంటి స్త్రీ ఎక్కడైతే పూజింపబడుతుందో అక్కడ సిరిసంపదలు వెల్లివిరుస్తాయని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు అటువంటి మహిళలకు గౌరవప్రదంగా మహిళా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. అందులో భాగంగా కుప్పంలోని రోసా మిస్టిక ఇండో జర్మన్ స్కూల్ వారి ఆధ్వ ర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాజంలో ఒంటరి మహిళలుగా ఉంటూ జీవనం సాగిస్తున్నా మహిళలు పాల్గొన్నారు.వారి ఉద్దేశించి రోసామిస్టిక వ్యవస్థాపకురాలు రూబీ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు ఎంత ప్రాధాన్యత కల్పిస్తున్నారో మనమందరం చూస్తున్నామని కానీ కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికి కూడా మహిళలు బానిసలుగా ఉంటూ సమాజం పట్ల అవగాహన లేకుండా ఉన్నారని, కాబట్టి అటువంటి మహిళలను కూడా సమాజం పట్ల అవగాహన కల్పిస్తూ ఆర్థికంగా మానసికంగా మహిళలను మరింత బలోపేతం చేయాలని ఆమె అన్నారు. అదే విధంగా మహిళా దినోత్సవ సందర్భంగా పాఠశాల ఆవరణలో కార్యక్రమాలను ఏర్పాటు చేసి కేక్ కట్ చేయడం జరిగింది. ముఖ్యంగా మహిళా దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు నాటికను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలని కలిసిన ఎమ్మెల్సీ కంచర్ల

**కుప్పం, మేజర్న్యూస్:** రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి గారిని టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం విజయవాడ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. బిజెపి టిడిపి జనసేన కలిసి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని స్థాపించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురందేశ్వరి గారు కుప్పం రాజకీయాలను అడిగి తెలుసుకున్నారు.





# పులివర్తి నానిదే గెలుపు

**- టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ ఆశాభావం**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** టీడీపీ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు పులివర్తి నాని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన,బిజెపి ఉమ్మడి శాసనసభ అభ్యర్థిగా ఎంపికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో టిఎన్ఎస్ఎఫ్ తెలుగునాడు విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు పులివర్తి నానినీ ఘనంగా గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈసారి చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం జెండాను ఎగరవేయడం పులివర్తి నానికే సాధ్యమని చంద్రగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అన్యాయాల అరాచకాల భూ అక్రమాలపై ఎన్నో పోరాటాలు చేస్తూ ప్రజలకు ఎలాంటి సహాయమైనా నేనున్నానని కార్యకర్తలకు ధైర్యం నింపుతున్నారన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త బయటకు వచ్చి నాని గెలుపుకు కృషి చేయాలని టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు వి త్యాగ రాజు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 19న మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో 32వ వార్షికోత్సవం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో ఈనెల 19వ తేదీన 32 వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ కులపతి సినీ నటుడు డాక్టర్ ఎం మోహన్ బాబు తెలిపారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం రంగంపేట సమీపంలో ఉన్న మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 31 సంవత్సరాలగా మార్చి 19వ తేదీన వార్షికోత్సవాన్ని అంగరంగ



వైభవంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది కూడా అదే తరహాలో నిర్వహిస్తామన్నారు. వార్షికోత్సవ మహోత్సవాలతోపాటు నా జన్మదిన వేడుకలు కూడా జరుపుకుంటామన్నారు. ఈ ఉత్సవాలకు పద్మభూషణ్ అవార్డు గ్రహీత సినీ నటుడు ప్రొడ్యూసర్ మోహన్ లాల్ ముఖ్యఅతిథిగా వస్తారని తెలిపారు. అలాగే అతిథులుగా సినీ నటుడు శరత్ కుమార్, సినీ నటి రాధిక శరత్ కుమార్, సినీ నటుడు, ముఖేష్ రిషి తో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతారని సినీనటి మోహన్ బాబు మీడియాకు తెలిపారు.

## రోడ్డు మరమ్మతులు మరిచిన అధికారులు!

**తుఫాను ప్రభావంతో కోతకు గురైన ఆర్ అండ్ బి రోడ్లు..**

**ఎఫ్‌డిఆర్ మరమ్మతులు నిధులు ఏమైనట్లు...**

**ప్రమాదంగా మావిళ్ళపాడు, మంగానెల్లూరు ఆర్అండ్‌బి రోడ్డు**



**దొరవారిసత్రం మేజర్‌న్యూస్:** మండలపరిధిలో నవంబర్ మాసంలో సంభవించిన తుఫాను తీవ్రతకు ఆర్అండ్‌బి రోడ్లు కోతకు గురయ్యాయి వాటి మరమ్మతులు చేపట్ట వలసిన ఆర్అండ్‌బి శాఖ అధికారులు నేటికీ మౌనవ్రతం పాటిస్తూ ఉన్నారు. ప్రధానంగా చెన్నై కలకత్తా జాతీయ రహదారి నుండి మావిళ్ళ పాడు గ్రామం వద్ద ప్రారంభం అయ్యే ఆర్అండ్‌బి రోడ్డు మంగానెల్లూరు మీదుగా శ్రీకాళహస్తి మార్గంలో కలుస్తుంది, ఇటుగా ఆర్టీసీ బస్సులు పలు రకాల భారీ, చిన్నపాటి వాహనాలతో పాటు ద్విచక్ర వాహనదారులు ప్రయాణిస్తూ ఉంటారు. అయితే మావిళ్ళపాడు, తనియాలి గ్రామ సమీపాల వద్ద తుఫాను తాకిడికి రోడ్డు కోతకు గురై భారీ గుంతలు మయంగా మారింది. వాహన చోదకులు ఆదమరిచి ఆ గుంతల్లో పడితే ప్రాణాలు పోయే పరిస్థితి ఉంది. ఆర్అండ్‌బి అధికారులు ఎఫ్.డి.ఆర్ నిధులతో నేటి వరకు మరమ్మతులు చేపట్టకపోవడం ఆ నిధులు స్వాహా కు గురైనట్లు ఆరోపణలు ఉన్నాయి. అసలు ఆర్ అండ్ బి అధికారులు ఉన్నారా? ఉండి లేనట్లుగా వ్యవహరిస్తున్నారా అన్న ఆరోపణలు కూడా వినిపిస్తూ ఉన్నాయి. అంతేకాకుండా రోడ్డు మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు గాని స్పీడ్ బ్రేకర్లు గాని ఏర్పాటు చేయకపోవడంతో పలువురు ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇకనైనా దెబ్బతిన్న ఆర్అండ్ బి రోడ్లకు మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడమే విశ్వహిందూ పరిషత్ లక్ష్యం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** హిందు సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించేందుకు విశ్వహిందూ పరిషత్ పనిచేస్తుందని వీహెచ్పీ ప్రాంతీయ అధ్యక్షులు సాయి రెడ్డి తెలిపారు. తిరుపతి జిల్లా చంద్రగిరి సమీపంలోని శ్రీనివాస మంగాపురంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం జరిగిన ప్రాంత సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ముగింపు సమావేశాల సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రాంత సమావేశాలు జరుగుతాయని అదే తరహాలో తిరుపతి జిల్లాలో శ్రీనివాస మంగాపురంలో నిర్వహించామని చెప్పారు. ఇక్కడ తీసుకున్న నిర్ణయాలను కేంద్ర కమిటీకి పంపుతామని తెలిపారు. ఇతర మతాల కన్నా హిందూ ముఖ్యమని, ఇతర మతాల్లోకి ప్రజలు వెళ్లకుండా హిందూమతంలో ఉంటే అనేక సంస్కృతి సంప్రదాయాలతో పాటు ఇతర అంశాలను తెలుసుకోవచ్చని చెప్పారు.చాలామంది హిందువులు ఇతర




మతాలపై మూసుకొని హిందూ మతాన్ని వదులుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ మత సంస్కృతి సాంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి హిందూ మత సంస్కృతి సంప్రదాయాలతో పాటు ఇతరులను , వేరే మతంలోకి వెళ్లిన వారికి హిందూ మతం యొక్క గొప్పతనాన్ని తెలియజేయాలి ఆయన కోరారు. ఈ మీడియా సమావేశంలో ప్రాంత ఉపాధ్యక్షురాలు మురగమ్మ ప్రాంత కార్యదర్శి కాకర్ల రాముడు కేంద్రీయ మార్గదర్శకులు రాఘవులు జిల్లా అధ్యక్షులు డాక్టర్ భరణి కృష్ణ, కార్యదర్శి రమాదేవి, ఇతర విశ్వవిందు నాయకులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట బహిరంగ సభలో టీడీపీ నేతలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** చిలకలూరిపేట నియోజకవర్గంలో ఉమ్మడి ఎన్‌డిఏ కూటమి మొదటి ఎన్నికల బహిరంగ సభకు తిరుపతి



నుంచి టిడిపి నేతలు హాజరయ్యారు. తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహా యాదవ్, కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ, పార్లమెంటు అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు, నైనారు మహేష్ యాదవ్, కంకణాల రజనీకాంత్ నాయుడు, కృష్ణయాదవ్, యశ్వంత్‌రెడ్డి, ఎస్‌వి ఎం శ్రీధర్, శంకర్, పవన్, శరత్, జగ్గాతో పాటు తిరుపతి నియోజకవర్గంలో నుంచి భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. సభను ఉద్దేశించి నరసింహా యాదవ్ మాట్లాడుతూ రైతులు భూమి బద్దలైందా ఆకాశం చిల్లు పడిందా అన్నట్లుగా జన ప్రవాహం ఎటు చూసినా మూడు పార్టీల కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారని, ఉత్సాహంతో కేరింతలు కొడుతూ బహిరంగ సభ సాగిన విధానం చూస్తే 2024 లో 160 అసెంబ్లీ స్థానాలు 25 పార్లమెంట్ స్థానాలు కూటమి కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## టీడీపీ తీర్థం పుచ్చుకున్న 50వ డివిజన్ వైకాపా నాయకులు, కార్యకర్తలు, యువత

చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్. చిత్తూరు నగరంలోని స్థానిక 50వ డివిజన్‌కు చెందిన మురకంబట్టు నందు ఆదివారం మాజీ కార్పొరేటర్లు, టీడీపీ నాయకులు ఉదయ్ కుమార్, గోపి, త్యాగరాజ్ ఆధ్వర్యంలో టీడీపీ, జన సేన, బిజెపి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర టమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ, జన సేన, బిజెపి ఉమ్మడి పార్టీల చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్, మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, మాజీ మేయర్ కటారి హేమలత పాల్గొన్నారు. ఇందులో భాగంగా 50వ డివిజన్ కు చెందిన వైకాపా నాయకులు కార్యకర్తలు, స్థానిక యువత జి జే యం ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గిర్వాణి చంద్రప్రకాష్ ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**జీజేఎం అధ్వర్యంలో టీడీపీలో చేరుతున్న 50వ డివిజన్ వైకాపా నాయకులు, కార్యకర్తలు, యువత.**

## భక్తుల గోవింద నామస్మరణ మధ్య వైభవంగా ధ్వజారోహణం



**సోమల, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆవులపల్లి గ్రామంలో వెలసిన శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం భక్తుల గోవింద నామస్మరణ మధ్య ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారి మూల విగ్రహానికి ప్రత్యేకంగా అలంకరణ చేసి అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీంర్థప్రసాదాలను పంచిపెట్టారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను అలంకరించి ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. తదుపరి వేదమంత్రాల నడుమ అర్చకులు స్వామివారి ధజారోహణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై గోవింద నామ స్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. సాయంత్రం స్వామివారి సూర్యప్రభ వాహన సేవను గ్రామ పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## బీసీ సెల్ అధ్యక్షులుగా ఎడపల్లి ప్రదీప్ కుమార్ యాదవ్ నియామకం



**నాయుడుపేట మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కృషితో నాయుడుపేటకు చెందిన ఎడపల్లి ప్రదీప్ కుమార్ యాదవ్‌టను నాయుడుపేట టౌన్ బీసీ సెల్ అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తనకు ఇంతటి గొప్ప అవకాశం కల్పించినటువంటి సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి , సూళ్లూరుపేట నియోజకవర్గ నాయకులకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా తన హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## చికెన్ మార్కెట్లలో తూనీకలు, కొలతల శాఖ అధికారుల దాడులు

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** పట్టణంలోని మత్స్య, మాంస మార్కెట్‌లో తూనికలు, కొలతల అధికారులు దాడులు నిర్వహించారు. ఆదివారం తూనికలు కొలతల శాఖ సీఐ మల్లేశ్వర్ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు. మార్కెట్‌లోని దుకాణాల్లో ఉన్న బరువు తూచే యంత్రాలను క్షుణంగ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ధరలకు అమ్మకాలు, తూకం తక్కువగా ఉండడం, లేబుల్ ధర, ఎక్స్‌పైరీ డేట్ తెలియజేసే స్టిక్కర్లు లేకపోవడం, చికెన్ షాపుల్లో తూకాలు తక్కువగా ఉన్న మిషన్లు వాడడం, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే తగు చర్యలు చేపట్టి భారీగా జరిమానాలు విధిస్తామని ఆయన హెచ్చరించారు.



## ప్రజాగళం సభను విజయవంతం చేద్దాం

**దొరవారిసత్రం మేజర్‌న్యూస్ :** చిలకలూరిపేట మండలంలోని బొప్పూడి లో జరుగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం అంటూ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు ముందడుగు వేశారు. ఆదివారం తన పార్టీ నాయకులు, జనసేన, బిజెపి కార్యకర్తలందరినీ కలుపుకొని బస్సుల ద్వారా సభ విజయవంతానికి తరలించారు. దేశ ప్రధాని మోదీ, మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినాయకులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ ఒకే వేదికపై ప్రజా గళంలో గర్జించనుండడంతో అత్యధికంగా జన సమీకరణ చేసి తరలించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు తెలుగుదేశంపార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోను జకరయ్య, మండల నాయకులు రవినాయుడు, ప్రసాద్ నాయుడు, మహిళా నాయుకులు, కార్యకర్తలు తదితరులు తరలి వెళ్లారు.

## అక్రమ మద్యం స్వాధీనం- ఇద్దరు అరెస్టు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా మద్యాన్ని తరలించి అమ్మి సొమ్ము చేసుకుంటున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి 13 మద్యం మాటలను స్వాధీనం చేసుకున్నట్లు తిరుపతి సెబ్ అర్బన్ సిఐ సిహెచ్ వి.సుబ్బారెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్, సెబ్ అదనపు ఎస్పీ రాజేంద్ర ఆదేశాలతో తిరుపతి నగర పరిధిలోని చింతలచేను వద్ద సెబ్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో జి.వినోద్, జి కుమార్ రాజు వద్ద 3120 రూపాయలు విలువగల 13 పాండిచ్చేరి లభ్యం కావడంతో వారి ఇరువురుపై కేసు నమోదు చేసి కోర్టు ఆదేశాలతో రిమాండ్‌కు తరలించామన్నారు. ఆక్రమ మద్యం కలిగిన విక్రయించిన చట్టపరమైన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ దాడులలో సెబ్ స్టేషన్ ఎస్సై స్వామినాథన్ సిబ్బంది రామచంద్ర, వినోద్, చిరంజీవి, శివ పాల్గొన్నారు.



# చంద్రగిరి అభివృద్ధి పులివర్తి నానితోనే సాధ్యం

### - టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు త్యాగరాజు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి చంద్రగిరి నియోజక వర్గం ఉమ్మడి శాసనసభ అభ్యర్థి పులివర్తి నాని తోనే సాధ్యమని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు త్యాగరాజు తెలిపారు. ఆదివారం చిత్తూరు నగరంలోని స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పులివర్తి నానిని టిఎన్ఎస్ఎఫ్ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు త్యాగరాజు టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు కొట్టే హేమంత్ కలసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా అధ్యక్షులు పులివర్తి నానిని చంద్రగిరి నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. అహర్నిశలు తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి జిల్లాలో విశేష కృషి చేస్తున్న పులివర్తి నాని 2024 సార్వత్రిక ఎన్నికలలో చంద్రగిరి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుపొంది నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల నాయకుల ఫ్లెక్సీల తొలగింపు, విగ్రహాలకు ముసుగులు

**చిట్టమూరు మేజర్ న్యూస్:** ఎన్నికల కోడ్ అమలుల్లోకి రావడంతో చిట్టమూరు మండల తహసిల్దార్ కే శ్రీనివాస శర్మ, ఎంపీడీవో నాగరాజు, ఎస్ఐ చిన్న బలరామయ్య,రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ నిరంజన్,అధికారులు చర్యలు చేపట్టారు.ఆదివారం మండలంలోని ఆయా పంచాయతీల పరిధిలో రాజకీయ పార్టీల జెండాలు, ఫ్లెక్సీలను తొలగించారు. ఆయా పార్టీలకు చెందిన నేతల విగ్రహాలకు ముసుగు తొడిగారు.కరెంటు స్తంభాలకు ఏర్పాటు చేసిన పార్టీజెండాలు, బ్యానర్లు, తోరణాలు,ఫ్లెక్సీలను తొలగించారు.ప్రభుత్వ పథకాల ఫ్లెక్సీలనూ తొలగించారు. మండలంలోని తాడిమేడు,మెట్టు, గుణపాడు,గుణపాటి పాలెం, అరవపాలెం,మొలకలపూడి, ఈశ్వరవాక పలు పంచాయితీలు, గ్రామాలలో రాజకీయ హోర్డింగులను తొలగించి,విగ్రహాలకు




ముసుగులు వేసి,పటిష్ట చర్యల అమలు చేపట్టారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందున రాజకీయ పార్టీల నేతలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక వీఆర్వోలు, పంచాయితీ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవంతమైన వైకాపా బైక్ ర్యాలీ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపత్యంలో పుంగనూరు నియోజక వర్గం శాసనసభకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ స్థానానికి పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి వైకాపా తరపున పోటీ చేయుచున్నారు. వాళ్ళకు మద్దతుగా నేడు చౌడేపల్లి మండలం లో వైకాపా మండలాధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉదయం ఏడుగంటలకు ఏ కొత్తకోట పంచాయతీ నుండి ప్రారంభమై దుర్గసముద్రం గ్రామపంచాయతీ, చారాల గ్రామపంచాయతీ, కొండయ్యగారి పల్లి పంచాయతీ, శెట్టిపేట పంచాయతీ, బాలసముద్రం పంచాయతీ, పరికిదొన పంచాయతీ, గడ్డం వారిపల్లి పంచాయతీ,వెంగళపల్లి పంచాయతీ మీదుగా దిగువపల్లిలో ముగినది. వారివారి పంచాయతీ పరిధిలో సర్పంచులు, యం.పి.టి.సి మెంబర్లు, వార్డు మెంబర్లు,కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని అందరూ ఫ్యాను గుర్తుకే ఓటు వేయాలంటూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు, యం.పి.పి గాజుల రామ్మూర్తి, కన్వీనర్ రుక్మిణమ్మ, వైస్ యం.పి.పి లు నరసింహాయాదవ్, సుధాకర్ రెడ్డి, కళ్యాణ్ భరత్,సోషియల్ మీడియా కో-ఆర్డినేటర్ జయచంద్ర,బోయకొండ డిష్ సూరి, యస్సి సెల్ అధ్యక్షుడు గోవిందయ్య, బిసి సెల్ కన్వీనర్ వెంకట్రమణ, స్థానిక సర్పంచులు, వార్డు మెంబర్లు, యం.పిటీసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డిని కలిసిన బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ ఆనంద కృష్ణమూర్తి

**కోట, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిని మండలంలోని తిమ్మనాయుడుపాలెం మాజీ సర్పంచ్, తిరుపతి జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ ఆనంద కృష్ణమూర్తి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. మే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. తిరుపతి ఎంపీ గురుమూర్తిని, గూడూరు ఎమ్మెల్యే మేరిగ మురళీధర్ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేసిఅత్యధిక మెజారిటీతో గెలిపిస్తామనీ తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల మనసులను గెలిచారన్నారు. వచ్చేది వైకాపా ప్రభుత్వమేనని, రెండవసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం తథ్యం అని అన్నారు.



# వికసిత భారత్‌పై విద్యార్థులకు అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వికసిత భారత్ 2047 ఇంట్రాక్షన్ విత్ యూత్ అండ్ మోటివేషన్ అనే కార్యక్రమంపై విద్యార్థుల్లో వికసిత భారత్ అనే అంశం అవగాహన కల్పించారు. ఆదివారం జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సెక్రటరీ ప్రొఫెసర్ మనీష్ ఆర్ జోషి హాజరై మాట్లాడారు. 2047వ సంవత్సరానికి భారతదేశము ఏ విధంగా వికాసం చెందాలి.? దానికి ప్రత్యేకించి యంగ్ మైండ్స్ ఎవరైతే ఉన్నారో వారి సూచనలు, సలహాలు తెలియజేస్తూ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడపడానికి అందరూ కృషి చేయాలన్నారు. భారతదేశ యువత చక్కగా చదువుకుని భారతదేశ వికాసం కొరకు, దేశ సంస్కృతి సంరక్షణకు నడుం బిగించి ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జివిఎస్ఆర్ కృష్ణమూర్తి యువత ద్వారానే భారతదేశం వికాసం జరుగుతుందని చెప్పి వివరించారు. ఈ కార్యక్రమంలో యు.జి.సి, డిప్యూటీ సెక్రటరీ




డాక్టర్ శాలిని, విశ్వవిద్యాలయం ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.జె.రమాశ్రీ, ప్రోక్టర్ ప్రొ.సత్యనారాయణాచార్య, కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యక్షులు ప్రొ.చంద్రశేఖరం, విశ్వవిద్యాలయంలోని ఇతర విభాగాల అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లాలో కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఆదేశాలతో జిల్లాలోని క్లిష్టమైన పోలింగ్ కేంద్రాల పరిధిలో కేంద్ర సాయుధ బలగాల, పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఆదివారం బిఎస్ఎఫ్ పోలీస్ దళాలు తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ తమి మహమ్మద్ ఆధ్వర్యంలో చెర్లోపల్లి నుంచి గాంధీ పురం, కొత్త చెర్లోపల్లి మీదుగా పుధిపట్ల వరకు, రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో రేణిగుంట డిఎస్పి భవ్య కిషోర్, సీఐ సుబ్బారెడ్డి వారి ఆధ్వర్యంలో రేణిగుంట టౌన్ లో ఎన్టీఆర్ సర్కిల్ నుంచి వేణు గోపాల పురం, వడ్డీ మిట్ట, పాంచాలి నగర్, గౌరీ నగర్, వినాయక నగర్, బుగ్గ వీధి మీదుగా రైల్వే స్టేషన్ ప్రాంతాల వరకు, తడ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రైనీ దేవరాజ్ మనీష్ పాటిల్, నాయుడు పేట డిఎస్పి శ్రీనివాసరెడ్డి, సూళ్లూరుపేట సర్కిల్ సీఐ మధుబాబు వారి ఆధ్వర్యంలో కారూరు, కాసింగాడి కుప్పం, రామాపురం, రామాపురం కుప్పం, వెంకటాద్రిపాలెం గ్రామాల పరిధిలో, చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ రామయ్య, ఎస్ఐ అనిత వారి ఆధ్వర్యంలో ఐతే పల్లి అగరాల, రామిరెడ్డిపల్లి, రంగంపేట తదితర గ్రామాల పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సైలు, పోలీసు సిబ్బంది బిఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 1 పరీక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జిల్లాలో నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్- 1 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లాలో జరిగిన గ్రూప్-1 పరీక్షలకు 9,377 మంది అభ్యర్థులకు గాను ఉదయం పేపర్ -1 కు 6037 మంది హాజరవగా 64.38%, మధ్యాహ్నం పేపర్ -2 కు 5986 మంది హాజరవగా 63.84% గాఉందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు, మెడికల్ క్యాంపు ఏర్పాటుతో అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు.

## జంగారెడ్డి కుటుంబానికి సిపాయి భరోసా



**శ్రీకాళహస్తి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని వేడాం గ్రామంలో నివా సం ఉంటున్న మన్న సముద్రం జంగా రెడ్డి అనారోగ్యంతో బాధపడుతు ఇటీవల మరణించారు. రష్ అధినేత ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి సిపాయి భరోసా అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. అదేవిధంగా శ్రీకాళహస్తి పట్టణం పానగల్‌కి చెందిన నటరాజన్ అనా రోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం పరామ ర్శించి ఆ కుటుంబానికి సిపాయి భరోసా అందజేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మళ్ళీ ముఖ్య మంత్రిగా జగనన్నను, శ్రీకాళహస్తి నియోజక వర్గం ఎమ్మెల్యేగా మదన్నను భారీ మెజారిటీతో గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రత్నం, వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, మురళి కృష్ణారెడ్డి, కిట్టు మేస్త్రి, శివ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన ఐఏవై కాలనీ వాసులు

**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని నెన్నూరు పంచాయతీ ఐఏవై కాలానికి చెందిన పలువురు ఆదివారం చంద్రగిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నివాసంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత మా గ్రామంలో అభివృద్ధితో పాటు అనేక సంక్షేమ పథకాల వచ్చాయని, ఈ పార్టీ మమల్ని తల్లిలా ఆదరించిందన్నారు. మోహిత్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. మోహిత్ రెడ్డి మాట్లాడుతూ వీరందరూ వైసిపిలో చేరడం ఎంతో ఆనందకరమన్ని వీరి నేను ఎమ్మెల్యే అయిన తర్వాత మరింత అభివృద్ధి చేస్తామన్నారు.






న్యూయార్క్ పాఠశాల వార్షికోత్సవం నందు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులు

## నేటి బాలలే రేపటి పౌరులు

**- విజ్ఞాన సుధ విద్యా సంస్థలు అధినేత శ్రీధర్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నేటి బాలలే రేపటి పౌరులని, దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని విజ్ఞాన సుధ విద్యా సంస్థలు అధినేత శ్రీధర్పేర్కొన్నారు. ఆదివారం నగరం లోని స్థానిక మురుగాని పల్లిలో గల న్యూయార్క్ స్కూల్ నందు వార్షిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజ్ఞాన సుధ విద్యా సంస్థలు అధినేత శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విద్యావంతుల శాతంఅధికంగా ఉన్నప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. అనంతరం న్యూయార్క్ స్కూల్ విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విజ్ఞానసు విద్యాసంస్థల అధినేత శ్రీధర్ బహుమతులు ప్రధానం చేశారు.

## అనాథ ఆశ్రమంలో అన్నదానం

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** రెండవ పట్టణ పరిధి అడవయ్యకాలనీలోని గాడ్ గ్రేస్ సొసైటీవారు నడుపుతున్న. అనాధ శరణాలయంలోని నిర్భాగ్యులైన వయోవృద్దులు, పిల్లలకు శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు. విజయవాడ రైల్వే డివిజన్ డి ఆర్ యు సి సి మెంబర్ రొటేరియన్ డాక్టర్ శ్యామసుందర రావు( మయూరి శ్యామ్ యాదవ్) దాతృత్వంతో మాతృమూర్తులు బండి వనమ్మ , బండి కృష్ణయ్య జాపకార్ధం సేవా కార్యక్రమాలలో భాగంగా ఆదివారం రుచికరమైన భోజనంతోపాటు, స్వీట్స్. పండ్లు బ్యూరో ఆఫ్ సోషల్ సర్వీస్ స్వచ్ఛంధ సేవాసంస్థ అధ్యక్షుల ,కూరపాటి రవీంద్ర బాబు ఆధ్వర్యంలో మయూరి శ్యాంసుందర్ సహకారంతో, ఈ కార్యక్రమం ను చేపట్టారు.



## చలో చిలకలూరిపేటలో శ్రీ కాళహస్తి బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్

**శ్రీకాళహస్తి రూరల్ మేజర్‌న్యూస్:** బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ కాళహస్తి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో చిలకలూరిపేటలో ప్రజాగళం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి భారీ బహిరంగ సభకు భారీగా తరలివెళ్లిన శ్రీ కాళహస్తి నియోజకవర్గం టిడిపి నాయకులు కార్యకర్తలు, తొట్టంబేడు మండలం బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్ర యాదవ్. తొట్టంబేడు మండలం మాజీ అధ్యక్షుడు భాస్కర్ నాయుడు. మదన్ మోహన్ నాయుడు ఎర్రయ్య ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజా సునీల్ అప్పటి పల్లి గోపాల్ యూనిట్ ఇన్చార్జి ముని రాజా గురునాథం వెంకయ్య రమేష్ రాధాకృష్ణ కాశి తాతయ్య పాల్గొన్నారు.



## టీడీపీలోకి భారీగా మైనార్టీల చేరికలు

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం సమక్షంలో సూళ్లూరుపేట టీడీపీ టౌన్ అధ్యక్షులు ఆకుతోట రమేష్, నాయుడు పేట మున్సి పల్ వైస్ చైర్మన్ 786 రఫీ బాయ్ ఆద్వర్యంలో ప్రముఖ కాంట్రాక్టర్ కొండే పాటి. గంగాప్రసాద్ నివాసం నందు ఆదివారం వైస్సా ర్సీపీ సీనియర్ నాయకుడు అలీ, శశిధర్ మిత్రబృందం వీరితోపాటు వైస్సార్సీపీ నుండి టీడీపీలోకి సుమారు 100 మంది పైగా ముస్లిం మైనార్టీలు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలొ భాగంగా సుదర్శన్ (సీనియర్ న్యాయవాది), టీడీపీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, ప్రముఖ అద్వకేట్ పసల చెంగయ్య, షేక్ మొహమ్మద్ షరీఫ్, హంస.పృధ్వి చంద్ మొదలగు నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతంచేశారు.



## ఫ్లెక్సీల తొలగింపు, విగ్రహాలకు ముసుగు

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** రాష్ట్రములో ఎన్నికల నియమావాళి సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను తొలగించారు. అందులో భాగంగా కడూరులో ఏర్పాటు చేసిన వైఎస్సార్సీపీ ఫ్లెక్సీలను, కడూరు సర్పంచ్ భర్త, వైసీపీ నాయకుడు శ్రీనివాసులు స్వచ్చందంగా తాను ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని తనే తొలగించి ఆదర్శంగా నిలిచారు. ఇదే రీతిలో రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు ఏర్పాటు చేశారు.



# ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తాం

## - జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో పకడ్బందీగా మౌళిక సదుపాయాలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షన్మోహన్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు వివరించారు. ఆదివారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడు తూ ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు బహిరంగస్థలాలలో రాజకీయ ప్రకటనలతో ఉన్న హోర్డింగ్‌లు, పోస్టర్లు, కటౌట్లను నేటి మధ్యాహ్నం 3:00 లోపల తొలగించాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లాలో చేపడుతున్న ఎన్నికల కసరత్తును జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా వ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను పక్కాగా అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. సీ విజిల్‌లో నమోదయ్యే ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తున్నామని చెప్పారు. కౌంటింగ్ కేంద్రం ప్రపోజల్స్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ 18 నోటిఫికేషన్ జారీకి కసరత్తు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఈసీకి వివరించారు.



# ఎన్నికల నియమావళి పక్కాగా అమలు

- ఎం.సి.సి.బృందాలు బాధ్యతాయుతంగా విధులు చేపట్టాలి
- విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు : నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి అదితి సింగ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్నికల నియమావళిని అందరూ అధికారులు, సిబ్బంది పక్కగా అమలు చేయాలని సంబంధిత తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల నియమావళి సందర్భంగా నగరంలోని తిమ్మినాయుడు పాలెం, జీవకోన, సంజయ్ గాంధీ కాలనీ, ఆటో నగర్, ఎస్.టి.వి. నగర్, తదితర ప్రాంతాల్లోని సచివాలయాల్లో ఎం.సి.సి. నిబంధనల మేరకు చేసిన ఏర్పాట్లను ఆదివారం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అందరూ తప్పనిసరిగా తమ విధులు పక్కగా నిర్వహించాలని అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, వ్యయ ఉల్లంఘలను ఇతర ఏమైనా ఉల్లంఘాలను నివేదించడానికి నిర్దేశించిన సి విజిల్ యాప్ ద్వారా



అందిన ఫిర్యాదుపై ఫిర్యాదు అందిన నిమిషంలలో స్పందించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల కమిషన్‌కు రోజు వారీ ఇవ్వాల్సిన నివేదికలు సకాలంలో సంబంధిత అధికారులు, సిబ్బంది అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్నికలు కమిషన్ నిషేధించిన ఫోటోలు బ్యానర్లు వెంటనే తొలగించి సంబంధిత నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించారని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

---

# కొత్త ఓటర్లు 36,083 మంది

## - కలెక్టర్ సగిలి షన్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ఎన్నికల షెడ్యూల్ మేరకు సార్వత్రిక ఎన్నికలు 2024ను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం పూర్తిగా సంసిద్ధంగా కలదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల కమీషన్ సాధారణ ఎన్నికలు – 2024 షెడ్యూలు విడుదల చేసిన నేపథ్యంలో ఆదివారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా ఎస్‌పి జాషువా, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్‌ఓ బి.పుల్లయ్యతో కలసి ఎన్నికల సన్నద్ధత, నిర్వహణకు సంబంధించి జిల్లాలో చేపడుతున్న కార్యాచరణ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 18వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల, ఏప్రిల్ 25వ తేదీన నామినేషన్ల స్వీకరణ కు చివరి తేదని, ఏప్రిల్ 26వ తేదీన నామినేషన్ల పరిశీలన, ఏప్రిల్29వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, మే 13వ తేదీన పోలింగ్, జూన్ 6వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక ఎంపీ స్థానంకు గాను 15,56,247 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో పురుషులు : 7,66,440, స్త్రీలు : 7,89,732 థర్డ్ జెండర్ : 75,18–19 సంవత్సరాల వయస్సు ఉండి కొత్తగా నమోదైన ఓటర్ల సంఖ్య 36083, పురుషులు : 19,766, స్త్రీలు :16,



317 వికలాంగులు ఓటర్లు: 23,503 పురుషులు 14,195, స్త్రీలు 9,307, థర్డ్ జెండర్ 1,85 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు గల ఓటర్లు: 5167 వారిలో పురుషులు 2168, స్త్రీలు :2999, ఎన్నారై ఓటర్లు మొత్తం:167 వారిలో పురుషులు 139, స్త్రీలు 28,సర్వీస్ ఓటర్లు మొత్తం: 3,375, వీరిలో పురుషులు :3320, స్త్రీలు 55, జిల్లా వ్యాప్తంగా పోలింగ్ స్టేషన్ల మొత్తం పోలింగ్ స్టేషన్లు : 1762 కేంద్రాలు, ఇందులో అర్బన్:362, రూరల్:1400,క్లిష్టమైన పోలింగ్ స్టేషన్ల సంఖ్య 415, కంట్రోల్ యూనిట్లు 4526,బ్యాలెట్ యూనిట్లు 4708 అన్ని పోలింగ్ స్టేషన్ల లలో విద్యుత్, ర్యాంప్, మంచి నీటి సౌకర్యం కల్పిస్తారన్నారు. ముఖ్యంగా ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఎలాంటి విధులను కూడా సచివాలయ పరిధిలోని వలంటీర్లను అప్పజెప్పడం లేదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ జాషువా మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన తేదీ నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అన్ని రాజకీయ పార్టీలు, పోటీలోనున్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదు. సభలు, సమావేశాలు, వాహనాలకు అన్ని ముందస్తు అనుమతి పొందాలని,ఇప్పటికే జిల్లాలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి డిఎస్పీ స్థాయి అధికారులు పరిశీలన జరిగిందన్నారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దుల్లో పోలీస్ శాఖ ద్వారా 16 చెక్ పోస్ట్ ల ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా 235 బైడోవర్ కేసులు నమోదు చేయడం, రూ.1.3 కోట్ల నగదు సీజ్ చేయడం 514 కేసులు నమోదు చేసి 8300 లీటర్లు లిక్కర్ ను సీజ్ తో పాటు జిల్లాలో ఎలాంటి అలజడలు జరగ కుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి కేంద్రం నుండి మూడు కంపెనీ లు,సి ఆర్ పి ఎఫ్,ఏపిఎస్ పి,రిజర్వు పోలీసు బలగాలు అందుబాటులో కలవని, ఇప్పటికే పోలీస్ సిబ్బందికి శిక్షణ పూర్తి స్థాయిలో ఇచ్చామన్నారు.



# నేడు స్పందన కార్యక్రమం రద్దు

## - నగర పాలక సంస్థ కమిషనర్ అరుణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో నగర పాలక కార్యాలయంలో సోమవారం నిర్వహించే "స్పందన" కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కమీషనర్ డా. జె అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో స్పందనా కార్యక్రమాన్ని నిర్వహించడం లేదని, ఈ విషయాన్ని నగర ప్రజలు గమనించాలన్నారు.

---

# 2024 ఎన్నికల్లో సంజీవయ్య గెలుపు తథ్యం

## - వైకాపా రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి

**నాయుడుపేట సూర్య మేజర్‌న్యూస్:** ఆత్మీయ సమావేశం వైకాపా రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కిన్నెర హోటల్ నందు నాయుడుపేట రూరల్ కు సంబంధించిన వైసీపీ నాయకు లు, కార్యకర్తలు, అభిమానులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యులు కిలివేటి సంజీవ య్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికలు పేదల పక్షాన నిలబడే జగన్మోహన్ రెడ్డికి..పెత్తందారు లకు మధ్య జరిగే యుద్ధం అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓ కుటుంబం లాంటిదని..మన స్పర్ధలు ఏమైనా ఉంటే వీడనాడి ఒకటిగా ముందుకు వెళ్లి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసు కోవాలని కోరారు.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వా త అర్హత కలిగిన ప్రతి పేదవానికి మేలు జరిగిందని కొనియాడారు. పేదవారికి మేలు జరగడంలో సహకరించిన నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు.మాలో మాకు ఎన్ని విభేదాలు ఉన్న ఎన్నికలవేళ కలిసికట్టుగా పని చేసి జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిని చేసుకొని ఆయన ఆశ యాలను కొనసాగిస్తామని తెలిపారు.తెలుగుదేశం పార్టీకి కంచు కోటగా ఉన్న సూళ్లురుపేట నియో జకవర్గంలో రెండు పర్యాయాలు వైసీపీ జెండా ఎగరవేసామని.. ముచ్చటగా మూడోసారి వైసీపీ జెండా ఎగరవేసి సూళ్లురుపేట నియోజకవర్గన్ని వైసీపీ కంచు కోటగా మారుస్తామని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు తెలుసో తెలి యకో చిన్నచిన్న పొరపాట్లు జరుగుతుంటాయని దానికి తాను కూడా అతీతుడిని కాదని..ఒక వేళ తన వల్ల ఎవరికైనా ఇబ్బంది కలిగి ఉంటే మన్నించాలన్నారు. కట్టా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో సంజీవయ్యకు తన ఊహించనంత మెజార్టీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పార్టీ తనకు కన్నతల్లి అనే భావన కలిగిన వ్యక్తినన్నారు. పార్టీ విషయంలో తాను ఎటువంటి తప్పు చేయ నన్నారు.వ్యక్తిగత కారణాల వల్ల కొంతకాలం మౌనంగా ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తాను పార్టీ మారి పోతున్నానని కొందరు అపోహలు సృష్టిస్తున్నారని అందులో ఎటువంటి నిజంలేదని తనపై తప్పుడు ప్రచారం చేయవద్దని అది మంచిపద్ధతి కాదని హితవు పలికారు. వైసీపీ కార్యకర్త 10 సంవత్సరాలు జండా మోసి మరో విజయం కోసం సిద్ధంగా ఉన్నారని తెలిపా రు.వైసీపీ జెండా రెపరెపలాడించాలని కార్యకర్తలను కోరారు. పార్టీ కోసం పని చేసిన కార్యకర్త ను గౌరవించాలని గుండెల్లో పెట్టుకొని అభి మానించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో సంజీవయ్య గెలుపు తద్దిమన్నారు. అరచేతితో సూర్యుని ఆపలేరు నియోజక వర్గంలో సంజీవయ్య గెలుపును ఆపలేరన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ వాళ్లు తనను తన కుటుంబ సభ్యలను అనేక ఇబ్బందులకు గురిచేశారని కోర్టు లు చుట్టూ తిప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. సంజీవయ్యకు టికెట్ రాకూడదని పోరాడిన మాట వాస్తవమేనని.. కానీ అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపిక విషయంలో ఒక నిర్ణయం తీసుకున్నాక ఆ నిర్ణయానికి కట్టు బడి పనిచేయాలని అదే పార్టీ పట్ల విధేయత క్రమశిక్షణ అన్నారు. విభేదాలు అన్నింటిని పక్కన పెట్టి సంజీవయ్య గెలుపు కోసం 100% కష్టపడి పని చేస్తానన్నారు. ఈ కార్య క్రమంలో పండ్లూరు పంచాయతీ సర్పంచ్ రాజేశ్వరమ్మ, జడ్పిటిసి కట్ట జ్యోతి, ఎంపీపీ ధనలక్ష్మి, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, మండల రూరల్ జేసీఎస్ కన్వీనర్ ఒట్టూరు కిషోర్ యాదవ్,వైసీపీ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి,మాధవరెడ్డి,ముమ్మడి సుబ్బారావు యాదవ్, కట్టా కమలాకర్ రెడ్డి,కట్టా భవాని రెడ్డి, కార్యకర్తలు,నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# ఘనంగా మంచు విష్ణు ఆర్ట్ ఫౌండేషన్ 11వ వార్షికోత్సవం

**నేటి చిత్రాలు రేపటి తరానికి చరిత్ర.... త్వరలో మోహన్ బాబు యూనివర్సిటీలో ఆర్ట్ అండ్ ఫెయింటింగ్ కోర్సు... డాక్టర్ మోహన్ బాబు, మంచు విష్ణు వెల్లడి**



**చంద్రగిరి,మేజర్ న్యూస్...** చంద్రగిరి మండలం రంగం పేటలో శ్రీ మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో మంచి విష్ణు ఆర్ట్ ఫౌండేషన్ 11వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆసియా ఖండంలోని వివిధ దేశాలకు చెందిన 40 మంది చిత్ర కళాకారులు ఈ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని తమ నైపుణ్యంతో చిత్రాల వేశారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ వేడుకలను మోహన్ బాబు యూనివర్సిటీ ఛాన్సలర్ , ప్రముఖ సినీ నటుడు డాక్టర్ మోహన్ బాబు, ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబు యూని వర్సిటీ సీఈవో మంచు విష్ణు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ బాబు మాట్లాడుతూ దేశంలోని అత్యుత్తమ ప్రమాణాలు కలిగిన విద్యను మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థులకు బోధిస్తున్నామన్నారు. కళ అనేది ఒకరి సొంతం కాదని, ఎంతోమంది చిత్ర కళాకా రులు తమ కలలతో ప్రపంచాన్ని అబ్బురపరి చా ర న్నారు. నేటి చిత్రాలే రేపటి తరానికి చరిత్ర లు గా చెప్పుకుంటారని, అందుకే మోహన్ బాబు యూ నివర్సిటీలో గత 11 సంవత్సరాలుగా మం చు విష్ణు ఆర్ట్ ఫౌండేషన్ వివిధ చిత్ర కళాకారులు గీసిన చిత్రాలను భద్రపరుస్తుందన్నారు. మోహన్ బాబు యూనివర్సిటీ దేశంలోనే బెస్ట్ యూని వ ర్సిటీగా పేరు తెచ్చుకుంటుందని, ప్రజల ఆశీ స్సులు, విద్యార్థుల తల్లిదండ్రుల ఆశీస్సులు గత ముప్పై ఒక్క సంవత్సరం ఉన్నాయి కాబట్టి ఈ స్థాయికి విద్యాసంస్థలను తీసుకొ చ్చామన్నారు. మంగళవారం శ్రీ మోహన్ బాబు యూని వర్సిటీలో వార్షి కోత్సవ వేడుకలు జరుగుతాయని, అదే రోజు నా పుట్టి నరోజు కాబట్టి వార్షికోత్సవ వేడుకలు ని ర్వహిస్తున్నా మ న్నారు. ఈ వేడుకలకు భక్తకన్నప్ప సినిమాలో నటిస్తున్న మోహన్ లాల్, రాజ్యసభ సభ్యుడు, నటుడు శరత్ కుమార్, నటుడు ముకేశ్ రుషి పాల్గొం టున్నారని డాక్ట ర్ మోహన్ బాబు వెల్లడించారు. అన ంతరం విష్ణు ఆర్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ సినీనటులు మంచు విష్ణువర్ధన్ బాబు మాట్లా డుతూ భారతదేశం గర్వించదగ్గ చిత్రకళాకారులను మో హన్ బాబు యూనివర్సిటీకి పిలిపించి వివిధ ఆర్టిస్టుల ద్వారా ఉత్తమ చిత్రాలు గీస్తున్నామన్నారు. ప్రతి ఒక్క చిత్ర కళాకారుడు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు అన్నారు. భారతదేశంలోనే రమేష్ గురజాల కలంకారి చిత్ర కళాకారుడని, గత 11 సంవత్సరాలుగా ఆయన ఆధ్వర్యంలో మంచి విష్ణు ఆర్ట్ ఫౌండేషన్ మంచి మంత్రి చిత్రాలను వేయిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వివిధ దేశాల నుంచి వచ్చిన ఆర్టిస్టులను డాక్టర్ మోహన్ బాబు, విష్ణువర్ధన్ బాబు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మోహన్ బాబు యూనివర్సిటీ అధ్యాపకులు ప్రిన్సిపాల్ లు సిబ్బంది పాల్గొన్నారు.

**పేదింటి భవిష్యత్తును గొప్పగా మార్చే పరిపాలన అందించేందుకు**

# మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధం



**ఏర్పేడు మేజర్ న్యూస్:**పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చే పరిపాలన అందించేందుకు, మన వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి గెలిపించేందుకు ఏర్పే డు మండలం సిద్ధం. 4 సంవత్సరాలు మీకు అందు బా టులో ఎవరున్నారో ఆలోచన చేయండికరోనా కష్టకాల ంలో మీకు అందుబాటులో ఎవరున్నారో ఆలోచన చే యండిఇచ్చిన హామీలను నెరవేర్చిన మన వైఎస్సార్సీపీ ప్రభుత్వం పై మీ అందరి ఆశీర్వాదాలు ఉండాలి 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం,సరస్వతి కండ్రిగ గ్రామంలో ప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులతో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజా సేవలో తరిస్తూ కరోనా కష్టకాలంలో మీకు తోడుగా నిలిచిన బియ్యపు మధుసూదన్ రెడ్డి మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని శ్రీపవిత్ర రెడ్డి కోరారు.ఎన్నికలు రానున్న సందర్భంగా నాలుగు సంవత్సరాలు మీకు కనిపించకుండా పోయిన వాళ్ళందరూ నేడు మీ అందరిపై అబద్ధపు ప్రేమను చూపిస్తూ మోసం చేయాలని చూస్తున్నారు వారిని అసలు నమ్మకండి.ముందుగా శ్రీపవిత్ర రెడ్డి ఏర్పేడు మండల ఇంచార్జ్ గున్నేరు కిషోర్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల రెడ్డి,మండల అధ్యక్షులు రమణయ్య యాద వ్,వైస్ ఎంపిపి జనార్దన్ రెడ్డి,శ్రీనివాసులు యాదవ్,కో ఆప్షన్ మెంబర్ బత్తి సెట్టి,సర్పంచ్ అయోధ్య,మై రామ య్య,చంద్ర రెడ్డి,సుబ్రమణ్యం యాదవ్,మయూ రమ్మ ,మునగ రెడ్డి,శేఖర్,బల రామయ్య,రాంబతయ్య యా దవ్,శేఖర్‌రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,ఎల్లయ్య,వెంకటేష్,లోకనాథ్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,మురళి రెడ్డి,మునిరత్నం నాయుడు ,శేఖర్ నాయుడు,రమేష్, మల్లి యాదవ్,సురేఖ,మోహన్ ప్రియ, జిపి యాదవ్, సాయి యాదవ్,మహేష్,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# బాబు భవిషత్తు గ్యారెంటీ సూపర్

**ఏర్పేడు మేజర్‌న్యూస్:** మండలంలోని సరస్వతి కండ్రిగ గ్రామంలోని బాబు షూరిటీ భవిషత్తు గ్యారెంటిలో బాగంగా ఆదివారం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి కార్యక్రమంలో భాగంగా బాబు సూపర్ 6 పతకాల గురుంచి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని టీడీపీ బూత్ నెంబర్ 222 నందు చిర్రా బాలసుబ్రమణ్యం, టిడిపి కమిటీ మెంబర్ బి రాంబత్తెయ్య, మాజీ విద్యా కమిటి చైర్మన్ అరగొండ్రం మునెయ్య, తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీలో భారీగా చేరికలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...**పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి తిరుపతి నగర పరిధిలోని 12, 3వ వార్డుల్లో 50 మంది యువకులు జనసేన పార్టీలో చేరారు. వీరికి ఉమ్మడి జనసేన అసెంబ్లీ అభ్యర్థి అరణి శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన యువకులకు కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువతి గజమాలతో అభ్యర్థి అరణి శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని, ఆ దశగా నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి ఉమ్మడి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఇంఛార్జి కిరణ్ రాయల్, నగర అధ్యక్షులు రాజారెడ్డి, చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షులు కృష్ణయ్య జిల్లా కార్యదర్శి ఆనంద్, నగర ఉపాధ్యక్షులు కొండా రాజమోహన్, నాయకులు లోకేష్, శ్రీకాంత్, గణేష్ తిరుపతి నగర కమిటీ నాయకులు కిరణ్ కుమార్, మనోజ్ కుమార్, గౌస్ బాషా, జనసైనికులు మోహిత్ బాలాజీ పాల్గొన్నారు.

## వైసిపి నాయకుడి కర్మక్రియలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే



**బంగారుపాళ్యం-మార్చి 17మేజర్ న్యూస్** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం కల్లూరు పల్లి పంచాయతీకి చెందిన సీనియర్ వైసిపి నాయకుడు వాసుదేవరెడ్డి ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది.ఆదివారం జ రిగిన ఆయన కర్మక్రియలలో పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు సునీల్ కుమార్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువత ఉపాధ్యక్షుడు కొత్తపల్లి మహేంద్ర, స్థానిక ఎంపిటిసి స్వాతి కమలనాథ్ రెడ్డి,స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన మెగా సైనికులు

**గూడూరు, మేజర్ న్యూస్:** వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతూ అనాధలుగా మృతి చెందిన వారి అంత్యక్రి యలను నిర్వహించేందుకు మెగాబ్రదర్స్ సేవాసమితి సభ్యులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని సంస్థ వ్యవస్థాపకులు, జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతూ అనారోగ్యంతో మృతి చెందిన కృష్ణమూర్తి అనే 80 సంవత్సరాల వయసు కలిగిన వృద్ధుని అంత్యక్రియలను మెగాబ్రదర్స్ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. గూడూరు పట్టణంలోని ఓం శ్రీ సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో సుమారు 80 సంవత్సరాల వయసు గలిగిన కృష్ణమూర్తి అనే వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం వృద్ధాశ్రమం నిర్వాహకురాలు కళ్యాణి వృద్ధుని అంత్యక్రియలకు సహకరించమని మెగాబ్రదర్స్ సేవాసమితిని ఆశ్రయించారు. ఈ క్రమంలో మెగాబ్రదర్స్ సేవా సమితి సభ్యులు వృద్ధుడు కృష్ణమూర్తి అంత్యక్రియల కార్యక్రమాన్ని హిందూ సాంప్రదాయాలతో నిర్వహించారు. అనాధ శవాలకు దహన సంస్కారాలు చేస్తూ సమాజంలో మానవత్వం ఇంకా మిగిలేవుందని నిరూపిస్తున్న మెగాబ్రదర్స్ సేవాసమితి సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మెగాబ్రదర్స్ సేవాసమితి ప్రతినిధులు ఓంకార్,సూర్య, మోహన్, శంకర్,సనత్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## పది పరీక్షలు దళిత బిడ్డలు బాగా రాయాలి



**డక్కిలి మేజర్ న్యూస్ :** వెంకటగిరి నియోజక వర్గంలో సోమవారం నుండి జరిగే పదోతరగతి రాసే దళిత విద్యార్థిని విద్యార్థులు బాగా వ్రాయాలని వారు మంచి ఫలితాలను సాధించాలని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని వెంకటగిరి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇన్చార్జి మంగళపురి సురేష్ మాదిగ ఒక ప్రకటనలో తెలియజేశారు. పదో తరగతి విద్యార్థులు సమయభావాన్ని పాటించి పరీక్ష కేంద్రానికి ముందుగా వెళ్లాలని పరీక్ష కేంద్రాల్లో సాంకేతిక లోపాలున్న అధికారులతో మాట్లాడి మీలో ధైర్యాన్ని నింపే బాధ్యత ఎమ్మార్పీఎస్ తీసుకుంటుందని అతను తెలియజేశారు.





## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయంలో ట్రిబ్యునల్ చైర్మన్ జస్టిస్ గంగారావు, ఏపీ హైకోర్టు జడ్జ్ శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి జాంయింట్ కలెక్టర్ ధ్యానచంద్రలు వేర్వేరుగా శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నేడు పదవతరగతి పరీక్షలు ప్రారంభం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2 సెంటర్లలో (సెంటర్ ఏ, సెంటర్ బి) చౌడేపల్లి,చారాల, పుదిపట్ల, మర్రిమాకులపల్లి, మేకలచిన్నేపల్లి, కాటిపేరి, పరికిదొన, దాదేపల్లి, విజయవాణి స్కూలు పిల్లలు పరీక్షలు రాస్తారు. రెగ్యులర్ విద్యార్థులు 490, సప్లిమెంటరీ విద్యార్థులు 16, మొత్తం విద్యార్థులు 506. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏ కొత్తకోట విద్యార్థులు 45 మంది పుంగనూరులోని పరీక్ష కేంద్రాలలో పరీక్షలు రాస్తారు. చౌడేపల్లి సెంటర్ ఏ, సెంట్రల్ బిలలో విద్యార్థులకు అన్ని సౌకర్యములు ఏర్పాటు చేయబడినవి. అనగా డస్కులు, విద్యుత్తు లైట్లు, ఫ్యాన్లు, త్రాగునీరు, టాయిలెట్స్ మొదలగు సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగినది. పరీక్షల సమయంలో వైద్య సిబ్బంది కూడా అక్కడ ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగినదని. పరీక్షా సమయంలో పరీక్ష కేంద్రం చుట్టుపక్కల ఎటువంటి జిరాక్స్ సెంటర్ లు కూడా ఓపెన్ చేయకూడదని తహశీల్దార్ తెలియజేశారు. పరీక్షలకు అవసరమైన సిబ్బందిని, సెట్టింగ్ స్క్వాడ్ కూడా ఏర్పాటు చేయడం జరిగినదని మండల విద్యాశాఖ అధికారి కేశవరెడ్డి తెల్పారు.

## చిలకలూరిపేటకు తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఆదివారం చిలకలూరిపేట లో జరుగుతున్న ప్రజాగళం మహాసభకు. గూడూరు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు. గూడూరు రూరల్ మండలం 5 క్లస్టర్ ఇన్చార్జి నెలబల్లి భాస్కర్ రెడ్డ,వెంకటేశ్వర్లు రాజు ఆధ్వర్యంలో దివి పాలెం పంచాయితీ తెలుగుదేశం పార్టీ నాయకులు, యూనిట్ ఇన్చార్జి రావూరి సురేంద్ర, పెంచలయ్య ఉదయ్ కుమార్ ,రమేష్ రెడ్డి, సురేష్ , రవీంద్ర ,సోగా శీనయ్య నాగరాజు, పరిమళ కృష్ణ, శ్రీను, వేమయ్య, పాటు వందల సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు.

